ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
గురువారం 6 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 77 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ తిరస్కరణ



● 2లో

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం



- -అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
- -గతంలో 3 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
- -గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా తనదే
- -బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
- -ఉమ్మడి ఏపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- -మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**
ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉడాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్ధేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్

మిగతా 2లో..

## విధ్వంసానికి గురైన ఏపీని

# గాడిలో పెడతాం

- -ఎంతటి త్యాగాలకైనా వెనకాడకుండా పనిచేస్తాం
- -జగన్ ఐదేళ్ల పాలనను గతంలో ఎప్పుడూ చూడలే
- -భావితరాల భవిష్యత్ కోసం ముందుకు సాగుతాం
- -ఇంతటి చారిత్రక విజయం ప్రజలిచ్చిన వరం
- -వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పోతాం
- -పవన్ కళ్యాణ్ సంకల్ప బలంత బాగా కలసి వచ్చింది
- -మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూన్5(అక్షరం న్యూస్):**
విధ్వంసానికి గురైన ఎపిని గాడిన పెట్టి, పరిస్థితులను చక్కబెట్టడమే తమ ముందున్న ప్రధాన బాధ్యత అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి విధ్వంసాన్ని, ఇలాంటి పాలనను చూడలేదని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు. మీడియా సహా ప్రజలందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఈ ఐదేళ్ల తరహా ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని చెప్పారు. సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. తాము మిగులు విద్యుత్ తీసుకొస్తే వైకాపా నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచేసి ప్రజలపై భారం మోపారని వివరించారు.వైకాపా పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పార్టీలు కూడా సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు

మిగతా 2లో..

## ఎన్డీయే నేతగా మోడీ

# ఏకగ్రీవ ఎన్నిక

- -మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
- -ఎన్డీఏ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
- -రాష్ట్రపతిని కలసి లేఖ అందచేయనున్న నేతలు
- -8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం



● 2లో

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

## సాయంత్రం అనూహ్యంగా భారీ వర్షం



**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**
హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంటనగరాలలో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే.. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్,

మిగతా 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసు సుమోటోగా స్వీకరణ

## పలువురికి నోటీసులు జారీ



**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై

మిగతా 2లో..

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మంత్రి దనసరి అనసూయ సీతక్క



**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**
పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని

మిగతా 2లో..

# ఉత్తరకాశీలో ఘోర విషాదం..

- -హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందం
- -ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం
- -నలుగురు మృతి, చిక్కుకున్న 18మంది



న్యూఢిల్లీ,జూన్5:
ఉత్తరకాశీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందంలో నలుగురు మృతి చెందారు. ఉత్తరాఖండ్‌లోని ఎగువ హిమాలయ పర్వతాల్లో సహస్త్రతల్ వద్దకు 22మందితో కూడిన బృందం ట్రెక్కింగ్‌కు వెళ్లింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. ఇంకా 18 మంది హిమాలయాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..

## మా అసోసియేషన్ నుండి నటి

# హేమ సస్పెండ్



**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**
టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్

మిగతా 2లో..

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం

7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహీనమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్ధిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులును రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నీటికీ పీసీసీ చీఫ్ గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషాజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరకాశీలో ఘోర విషాదం..

ఇందులో 5మందిని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ బృందాలు కాపాడాయి. మిగతా వారిని కూడా రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టింది. ట్రెక్కింగ్ బృందం గత నెల 29న 22మందితో కలిసి హిమాలయన్ వ్యై ట్రెక్కింగ్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు. అయితే హిమాలయాల్లో సుమారు 4,400 మీటర్ల ఎత్తులో సహస్త్రతల్ సరస్సు ఉంది. ఇక్కడకు వెళ్లిన బృందం.. తిరుగు ప్రయాణంలో దారి తప్పారు. ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు విపత్తు శాఖ తెలిపింది. అయితే ఇందులో 18 మంది కర్ణాటకకు చెందిన ట్రెక్కర్లు ఉండగా.. ఒక్కరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఉన్నారు. వీరందరినీ ముగ్గురు అక్కడే ఉన్న స్థానిక గైడ్లు తీసుకెళ్లినట్లు సమాచారం. వీరంతా ఎంతసేపటికి బేస్ క్యాంపునకు చేరుకోకపోవడంతో ట్రెక్కింగ్ ఏజెన్సీ అప్రమత్తమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందడంతో హెలికాప్టర్ సహాయంతో ఎస్డీఆర్ఎఫ్ గాలిస్తున్నట్లు ఉత్తరకాశీ కలెక్టర్ తెలిపారు. ఇదే కాకుండా సహాయక చర్యల కోసం ఇండియన్ నేవీకి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దారి తప్పిన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాడ తప్పిన ట్రెక్కింగ్ బృందం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఏరియల్ రిస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు వివరించారు. హెలిప్యాడ్, మట్లీ, హర్సిల్ వంటి సహాయక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతానికి రక్షణ సిబ్బందితోపాటు వైద్య బృందం పంపించినట్లు తెలిపారు. అంతకుముందు ఉత్తరకాశీ, భట్వాడీ ఆస్పత్రులను అప్రమత్తం చేయడంతోపాటు తక్షణ వైద్యం కోసం అంబులెన్స్‌తో పాటు హెలికాప్టర్‌లను పంపినట్లు వివరించారు.

## ఎన్డీయే నేతగా మోడీ
# ఏకగ్రీవ ఎన్నిక

**న్యూఢిల్లీ,జూన్5:**

ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

## మా అసోసియేషన్ నుండి నటి
# హేమ సస్పెండ్

అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## విధ్వంసానికి గురైన ఏపీని
# గాడిలో పెడతాం

ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉండే వ్యక్తి కూడా తపనతో వచ్చి పనిచేశారు. పక్క రాష్ట్రాల్లో కూలీ పనులకు వెళ్లిన వ్యక్తులు కూడా వచ్చి ఓటు వేశారు. తెదేపా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నికలు ఇవి. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు 1983లో 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేసినందునే ఆ పార్టీకి ఇలాంటి గతి పట్టింది. మూడు పార్టీలు ఉమ్మడిగా కలసికట్టుగా పోరాడాయని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న సంకల్పంతో పనిచేశారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదేళ్లూ మా కార్యకర్తలు చాలా మంది ఇబ్బంది పడ్డారు. వారు కంటినిండా నిద్రపోలేదు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలిన పరిస్థితిని చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్యాన్ని కాపాడింది. మీడియా కూడా ఐదేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రజాస్వామ్యమే సిగ్గుతో తల దించుకునే ఘటనలు జరిగాయి. ఎవరినైనా.. ఏదైనా చేయొచ్చని దాడులు చేశారు. విశాఖపట్నం వెళ్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వెనక్కి పంపించేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్ట్ చేశారు. మేం పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం. మా ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కృషి చేశారు. పవన్‌తో పాటు కూటమిలో భాజపా భాగస్వామ్యమైంది. ఎలాంటి పొరపాటు లేకుండా మేమంతా కలిసి పనిచేశాం. ఎన్డీయేలో భాగస్వాములుగా బాధ్యతతో ముందుకెళ్లాం. సమష్టి కృషితోనే అనూహ్య విజయం సాధించగలిగాం అని చంద్రబాబు చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణ
## ప్రతి ఒక్కరి బాధ్యత

మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జీవించడానికి మన పర్యావరణం చాలా ముఖ్యమైనదని అన్నారు. వాతావరణ అనుకూలంగా ఉండే విధంగా పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యంమని అన్నారు. అంతేకాకుండా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను నివారించడానికి వివిధ నివారణ చర్యలను కూడా చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన పెంచుకోవాలని కోరారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యవరణ రణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం అని గుర్తు చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కలు నాటి పాఠశాల వాతావరణంలో పచ్చదనాన్ని నెలకొల్పాలని అన్నారు.

## హైదరాబాద్‌లో మారిన వాతావరణం

అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది. దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయంపూట వాతావరణం వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వరసలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బంది పడ్డారు. అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఈ జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురవనుంది. జీహెచ్ఎంసీ ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు
## సుమోటోగా స్వీకరణ

ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

# కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్

## 8 సీట్ల గెలుపుతో తిరుగులేని నేతగా నిరూపణ
## బిజెపి బెదిరింపులు ఇక సాగక పోవచ్చు

**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సిఎం రేవంత్ రెడ్డికి బూస్ట్ లాంటివే. మూడు స్థానాలు ఉన్న పార్టీని 8కి చేర్చిన ఘనత రేవంత్‌దే. ఇపపుడు పార్టీలోనూ, ప్రబుత్వంలోనూ ఇక రేవంత్ రెడ్డికి తిరుగు లేనట్లే. అలాగే మున్ముందు ఆయన తీసుకోబోయే నిర్ణయాలు అతడి స్థాయిని మరింత పెంచగలవు. లోక్‌సబ ఫలితాలను బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయవర్గాలు అంచనాకు వేశాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా 8 సీట్లు సాధించడం గొప్ప విషయంగానే చూడాలి. దీంతో ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా మోడీ దూకుడు రాజకీయాలు ఇక పనిచేయవు. రాష్ట్రాలను ఇక్కట్లకు గురిచేసే చర్యలకు దిగకపోవచ్చు. చెరో ఎనిమిది సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, బీజేపీలు బిఆర్ఎస్‌ను ఉనికిలో లేకుండా చేశాయి. ఈ క్రమంలో ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కూడా జంప్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటాగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల మూడో స్థానంలో ఉంది. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే.. కాంగ్రెస్ కు మరో ఎమ్మెల్యే యాడ్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారికంగా అరవై ఐదు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన వారు అదనం. బీజేపీ కాంగ్రెస్ కన్నా ఒకటి , రెండు సీట్లలో ఎక్కువ సాధించి ఉన్నట్లయితే..ఆ పార్టీ నుంచి కాపాడుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు కేంద్రంలోనూ బీజేపీ బలహీన ప్రభుత్వమే ఏర్పడుతోంది. మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. అందుకే వారు తెలంగాణ ప్రభుత్వం జోలికి వచ్చే అవకాశం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు ఇదే పాట పాడుతూ వచ్చారు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించేవారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరిమితంగా సీట్లు వస్తాయని.. బీజేపీకి ఎక్కువ వస్తాయని ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారు. అది లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో స్పష్టమయింది. అయితే తెలంగాణలో బీజేపీ .. ఎనిమిది సీట్లు సాధించింది కానీ... దేశంలో అంత ప్రోత్సాహకర ఫలితాలు లేవు. అందుకే బీజేపీ సంయమనం పాటించే అవకాశం ఉంది. అయితే బీజేపీ బలపడే ప్రయత్నాలు మాత్రం ఆపదు. బీఆర్ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోయింది. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్ఎస్ క్రమంగా బలహీనపడుతుంది. బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి బీజేపీ చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండదు. ఇకపోతే సొంత జిల్లా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో గట్టిగా పోరాడినా ఓడిపోవాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచినా పార్టీ ఓడిపోయింది. డీకే అరుణకు.. బీఆర్ఎస్ పార్టీ సహకరించడమే కారణం అని విశ్లేషిస్తున్నారు. అలాగే తన సిట్టింగ్ సీటు మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల భారీ మెజారిటీతో గెలిచారు.



## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

న్యూఢిల్లీ,జూన్5: మధ్యంతర బెయిల్ కోసం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ కోర్టు తిరస్కరించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రివాల్ అభ్యర్థన చేసుకున్న సంగతి తెలిసిందే.

దానిపై ఇప్పటికే వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఈరోజుకు వాయిదా వేసింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగింది. జైలు అధికారులు ఆయన వైద్య అవసరాలు చూసుకోవాలని కోర్టు ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రివాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రివాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ.. కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ఆయన ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఉచిత హామీల కట్టడి అవసరం.

## మేనిఫెస్టో" అమలుకు చట్టం రావాలి.
## మేనిఫెస్టో'లో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఉండాలి.




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జూన్ 05 అక్షరం న్యూస్**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరంగా మారాలే గానీ, పార్టీలకు ఓట్ల వరంగా మారకూడదు. రాజకీయ పార్టీల భవిష్యత్తును ఉచిత పథకాలు నిర్ణయిస్తున్నాయి. తద్వారా పాలనా వ్యవస్థలో సానుకూల, వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి. సరైన ప్రణాళికతో సమాజ సమస్యలను నిర్మూలించేలా పథకాలు రూపొంధితే సామాజిక అభివృద్ధి జరుగుతుంది. కానీ జరుగుతున్నది పూర్తిగా విరుద్ధం, ఎన్నికల వేళ ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు అవసరమైన ప్రతి అవకాశాన్నిరాజకీయ నాయకులు వాడుకుంటున్నారు.ఆర్థిక స్థితిను పరిగణ లోకి తీసుకోకుండా మేనిఫెస్టోలు తయారవుతున్నాయి.విద్యా వైద్యం కోసం నిధులు లేవని గగ్గోలు పెట్టే ప్రభుత్వాలు, ఎన్నికల వేళ మాత్రం ఉచితంగా ఇస్తామంటూ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటిస్తున్నారు. ఎన్నికల సమయంలో పార్టీ ప్రణాళికలను విడుదల చేయడం చట్టబద్ధమైనప్పటికీ వాటి అమలుకు నైతిక బాధ్యత వహించవలసిన అవసరం పార్టీలకు ఉండడం లేదు. అధికారమే పరమావధిగా సరికొత్త ఉచిత హామీలు ఇవ్వడంలో పార్టీలు తమలో తామే పోటీపడుతున్నాయి.ఈ విషయాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.ఉచిత హామీలు ఇవ్వడం, జనాలను ప్రలోభ పెట్టడం, గెలిచాక నిలబెట్టుకోలేక పోవడం మనకు మామూలు విషయంగా మారింది. తమిళనాడు నుంచి మొదలైన ఈ సంస్కృతి దేశం మొత్తం వ్యాపించింది. ఉచిత చీరలు, ప్రెషర్ కుక్కర్లు, వాషింగ్ మిషన్లు, టెలివిజన్లతో మొదలయి,నేడు టికెట్ లేని బస్సు ప్రయాణం,గ్యాస్ సిలిండర్లు, ఉచిత కరెంటు,నిరుద్యోగ భృతి,అమ్మాయిలకు సైకిళ్ళు, స్కూటీలు, రుణమాఫీ, లాప్టాప్ లు,ఉచిత ఇంటర్నెట్,మహిళలకు నెలసరి ఉచిత నగధు, వరకు విస్తరించింది.ఇవన్నీ ఓటర్లను,ఆశ చూపించి అధికారం పొందడానికే. కొన్ని సమయాల్లో ప్రతి పక్ష పార్టీలు మేనిఫెస్టో ల అమలుకు గట్టిగా పట్టు బడితే, అప్పుల ద్వారా ఆయా ఉచితాలను కొంత వరకు నెరవేర్చే ప్రయత్నాలు జరుగుతాయి. అందుకే ప్రతి యేటా మన దేశ అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. పాలకుల మొదటి కర్తవ్యం ప్రజా సేవ. ప్రజలు పేదరికం నుంచి బయటపడడం, ప్రజలకు కనీస అవసరాలు తీర్చడం, ప్రజల డబ్బును పొదుపు వైపు మళ్లించడం, వృత్తి పై జీవించే వారికి విద్యా,వైద్య భద్రత తో పాటు వృద్ధులు అసహాయులకు, ఆర్థికంగా సహకారం అంధించాలి.విద్య, వైద్య సదుపాయాల వల్ల జీవన ప్రమాణం పెరుగుతింధి. ప్రజల వ్యక్తిగత ఆదాయాలు పెరిగి వస్తు వినియోగం పెరగటంతో ఉత్పాదక రంగం ఎధుగుతుంది, తద్వారా,ఉద్యోగ అవకాశాలతో పాటు,అంతర్జాతీయ ఎగుమతులు కూడా ఊపంధుకుంటాయి.కేవలం ఈ ఫార్ములా మీద ఆధార పది గతం లో వై.ఎస్.ఆర్.అధికారంలో ఉండగా,మెడికల్ ఇంజనీరింగ్,చదువులను ఉచితం చేశారు,రీయింబర్సమెంట్ ప్రభుత్వం ఫీజులు చెల్లించింది.తద్వారా ఎందరో విద్యా వంతులుగా ఎధిగి దేశ విదేశాల్లో ఉద్యోగాలు సాధించి దేశ ఆర్థిక వ్యవస్థ ను పటిష్ట పరచడంలో భాగస్వామ్యులు అవుతున్నారు.ఇదొక విప్లవాత్మక మార్పు, అందుకే చాలా మంధి ఈ ఫార్ములాను అనుకరించారు. ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ప్రణాళిక లతో దేశం ముందుకు ఎదగాలే కానీ, వెనక్కి పోకూడదు,అందుకు ముఖ్యంగా దేశీయ ఉత్పత్తి పెరగటం సంక్షేమ పథకాల ఉద్దేశమై ఉండాలి. రాజకీయ పార్టీలు ఉచితాలకు సంక్షేమ పథకాలకు మధ్య ఉన్న వ్యత్యాస రేఖను చేరిపివేశాయి. సంక్షేమం సమాజ ఎదుగుదలకు పనికి వస్తే, ఉచితం బిక్ష లాంటిది కేవలం కొంత మంధి ప్రజల వరకే పరిమితం అవుతుంది.ఈ వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. రాజకీయ పార్టీ లు తమ స్వలాభం కోసం , ఎన్నికల్లో గెలువడం కోసం ప్రజలకు అంతగా అవసరం లేని ఆకర్షక పథకాలను,ఉచితాలను ప్రకటిస్తూ,అధికారం చేజిక్కిన తర్వాత , వాటి అమలుకు రాష్ట్రాన్ని, దేశాన్ని, ఋణ గ్రస్తులుగా చేయడం. తద్వార దేశ ఆర్థిక వ్యవస్థ బలహీన పడి,ధరల పెరుగుదల,తో పాటు అప్పుల దేశంగా మారి ప్రజల జీవన విధానంలో విపరీతమైన ఇబ్బందులు రావడం , మనమంతా చూస్తూనే ఉన్నాం, మేనిఫెస్టో లోని హామీలు అమలు చేయని పార్టీల గుర్తింపును రద్దు చేసే చట్టం రావాలి. అందులో ఉచితాలకు బధులు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలి. మేనిఫెస్టో లోని అంశాలను ఎలా, ఎంత కాలం వరకు అమలు చేయగలరో వివరణ తీసుకోవాలి.నిర్ధారిత సమయంలో అమలు చేయకుంటే ఆయా పార్టీ ల నాయకులను 'రి కాల్' చేయాలి. అప్పుడే గాడి తప్పుతున్న మన దేశ ఎన్నికల విధానంసరికొత్త రూపంలోకి మారవచ్చు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 05 (అక్షరం న్యూస్):**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అడ్వకేట్ తాళ్లపల్లి మధుకర్ తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను తిరిగి వాడకూడదని తెలిపారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను పారవేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. మనం పర్యావరణాన్ని రక్షించుకోనిచో భావితరాలకు భవిష్యత్తు ఉండబోదన్నారు. యువత పర్యావరణ పరిరక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జైలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.

### సబ్ జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి .డి .రాజేష్ బాబు.



**నాగర్ కర్నూల్ జూన్ 5(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి. రాజేష్ బాబు బుధవారం జిల్లాలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఖైదీ లకు అందిస్తున్న ఆహార పదార్థాలను, వంట రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యం ,నిత్యవసర వస్తువులను, తనిఖీ చేశారు స్టోర్ రూమ్ మరియు బాత్రూంలను పరిశీలించారు. జైలులోని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలన్నారు .లైబ్రరీని సందర్శించి ఖైదీలకు సరిపడా పుస్తకాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ జైల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి సబితా, జైలు సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబ్లీ ప్రాజెక్టు కేసులో విచారణకు ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి టౌన్ జూన్ 05 అక్షరం న్యూస్**

ఏళ్ల తరబడి కొనసాగుతున్న బాబ్లీ కేసు విచారణకు బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సేషన్ కోర్టులో బాబ్లీ కేసు విషయంపై విచారణకు హాజరయ్యారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు వారితోపాటు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే కేసు విచారణలో భాగంగా కోర్టుకు హాజరయ్యారు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్టు నిర్మించి నీళ్ళు రాకుండా చేయడంతో 2010 సంవత్సరంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ ఎమ్మెల్యే లము అందరం భారీ ఆందోళనలకు దిగడం జరిగిందని బాబ్లీ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే వరకు కదలకుండా మేమందరం ఉండడంతో మహారాష్ట్ర పోలీసులు అప్పటి టీడీపీ నాయకులపై లాఠీ ఛార్జి చేసి చంద్రబాబుతో సహా మాపై కేసులు నమోదు చేశారన్నారు ఆ కేసుల విచారాలలో భాగంగా ఏళ్ల తరబడి మా వాదనలు వినిపించడం జరుగుతుంది అని అన్నారు ఇలాంటి కేసులు తమపై ఎన్ని మోపిన ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### విత్తనాలు కొనుగోలు చేసే రైతులు విధిగా రశీదులు పొందాలి
### డీలర్లు ఈ -పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి





**మహబూబాబాద్ /గార్ల /జూన్ 5/అక్షరం న్యూస్...**

నకిలీ విత్తనాలు విక్రయించి, రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయధికారి అభిమన్యుడు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని లోని మన గ్రోమోర్ సెంటర్ మరియు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం1 ను జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు విత్తన షాపుల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.అనంతరం ఈ విత్తన షాపులలో ధరల పట్టిక, స్టాక్ బోర్డ్, ఇన్వైస్ బిల్స్ , క్యాష్ బిల్ ,ఫార్మర్ డీటెయిల్స్ రిజిస్టర్ మరియు గోదాము తనిఖీలు చేపట్టారు.షాపులలో అన్ అథర్ విత్తనం గాని,లేదా నకిలీ విత్తనం గాని అమ్మినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీలర్లు హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ చేయకూడదని అన్నారు. గ్రామాల్లో మొబైల్ ద్వారా అమ్మడం జరుపకూడదని అన్నారు.విత్తన షాప్ డీలర్ల అందరూ సీడ్ యాక్ట్ ప్రకారం లోబడి నిబంధనలు పాటించాలని తెలిపారు.లేనియెడల సీడ్ యాక్ట్ ప్రకారం గా చర్య తీసుకుంటామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారితో పాటు మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ, వ్యవసాయ విస్తరణ అధికారి జి సురేష్ పాల్గొన్నారు.

## మహిళల సాధికారతతో సమాజాభివృద్ధి

### -బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.
### -జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జూన్ 5 (అక్షరం న్యూస్)**

మహిళల సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని అందరం కలిసి కట్టుగా మూఢనమ్మకాలను, బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వట్టిపల్లి గ్రామంలో "బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై" పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. అదేవిధంగా బాలికల చదువుతూనే అంతరాలు రూపుమాపి సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు ,మేటు శివ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### డాక్టర్ బి.. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి...



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 5/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ఎన్ సి డి క్లినిక్ ను తనిఖీ నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ లను, రికార్డు లను పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.డాక్టర్ సతీష్ ను ప్రతిరోజు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆదేశించారు.పాలియేటివ్ కేర్ యూనిట్ నుసందర్శించి వయసు మళ్ళిన వారి ఆరోగ్య విషయమై ఆరా తీసి వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చారు. డాక్టర్ అనిత మరియు సిబ్బందిని, రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మరింత మెరుగైన సేవలు అందించడానికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆలన వాహనము ద్వారా ప్రతిరోజు జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్న వయసు మళ్ళిన, లేవలేని, మంచం పైనే ఉండే ప్రజలుకు ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలు, మందులు, ఫిజియోథెరపీ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని సిబ్బందికి వివరించారు. కావలసినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, ఎన్ సి డి,జిల్లా కోఆర్డినేటర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్ టి పి సి (డి టైప్ )అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**జ్యోతినగర్ జూన్ 05 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

ఐసీడీఎస్ ప్రాజెక్టు రామగుండం అర్బన్ సి డి పి ఓ స్వరూప రాణి, సూపర్ వైసర్ యు ఉప్పలత సూచన మేరకు బుదవారం నాడు ఎన్ టి పి సి, జ్యోతి నగర్, పి టి ఎస్ లోని డి టైప్ క్వార్టర్స్ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. అంగన్వాడి టీచర్ కె సుజాత ఆధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసిటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడి జీవితాన్ని ఆనందమయం చేసుకుందాం అని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటు పడాలి పిలుపునిచ్చారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటాము అని, ప్రకృతి పట్ల మన కావ్యాన్ని నిర్వహిస్తామని, మన ఊరిని మన ఇంటిలా చూసుకుంటాము అని వ్యర్థ పదార్థాలతో కంపోస్టు తయారు చేసుకుంటాం అని ప్రతి ఇంటిలో ఆఫీసులో ఇంకుడు గుంతలు నిర్మిస్తామని మరియు మొక్కలని నాటుతామని , ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తామని అని పొడి చెత్త, తడి చెత్తను వేరు చేస్తాను అని కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం మొక్కలు నటుదాం అని ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో డి టైప్ క్వాటర్ అంగన్వాడి టీచర్ కె సుజాత, ఆయ పుష్ప , మదన్ మోహన్ రావు విద్యార్థినిలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 05(అక్షరం న్యూస్):**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో జల కాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె ఎల్ ఎన్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చంద్రబాబు పిలిస్తే వెళ్తా: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంతో సామరస్యంగానే ముందుకు వెళ్లి రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో కూడా చెప్పానంటూ ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఏపీ ప్రత్యేక హెూదా అనే అంశం చట్టబద్ధతతో కూడుకున్న హామీ అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇచ్చేందుకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ అంశంపై తమ పార్టీలో చర్చించిన తరువాత చంద్రబాబుతో మాట్లాడుతానంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఏపీలో త్వరలో జరగబోయే ప్రమాణస్వీకారోత్సవానికి చంద్రబాబు పిలిస్తే తప్పకుండా వెళ్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇదిలా ఉంటే ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ సామరస్యంగా ముందుకువెళ్తామంటూ సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, ఏపీలో మే 13న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. జూన్ 4న ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఇటు వైసీపీ కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. కనీసం ప్రతిపక్ష హెూదా వచ్చేందుకు కావాల్సిన సీట్లలో కూడా గెలవలేకపోయింది. ఊహించని విధంగా కూటమి అధిక సీట్లు గెలుచుకుంది. దీంతో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటు ఎన్డీఏ కూటమిలో కూడా టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ, బీజేపీ



అగ్రనేతలు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమిలో ఓ పదవిని కూడా ఆఫర్ చేయగా, చంద్రబాబు ఆలోచించి చెబుతానంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపిని గెలిపించాయి

### సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,జూన్5(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలే భారతీయ జనతా పార్టీకి ఎక్కువ సీట్లు తెచ్చి పెట్టాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. బీఆర్ఎస్.. బీజేపీకి ఓట్లు పోలరైజ్ కాలేదు.. బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్లు కోల్పోలేదు.. కాంగ్రెస్‌కి రాజకీయ ఐక్యెత లేదు.. కాంగ్రెస్ వామపక్షాలకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ వారికి కాంగ్రెస్ టికెట్లు ఇచ్చి తప్పు చేసింది.. ఎక్కడైతే బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారో వాళ్ళే ఓడిపోయారు అంటూ నారాయణ ఆరోపించారు.క, ఏపీలో చంద్రబాబు ముందుగా జగన్ కు ధన్యవాదాలు చెప్పాలి అని సీపీఐ నారాయణ అన్నారు. జగన్ ఇంటికి వెళ్లి బాబు విష్ చేయాలన్నారు. అందరికంటే జగన్ ఎక్కువ కష్ట పడ్డాడు.. వామపక్షాల ఓట్ల శాతం పెరిగిందన్నారు. అలాగే, ఏపీలో ఎవరికి అంతుపట్టని ఫలితాలు వచ్చాయి.. గెలిచిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ కు అభినందనలు.. కాగా, జగన్ మీద ఉన్న వ్యతిరేకత ఎన్డీయే కూటమికీ కలిసి వచ్చింది అన్నారు. మోడీకి చంద్రబాబు, నితిష్ కుమార్ లేక పోతే ప్రధాని కాలేడూ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఖచ్చితమైన ప్రతిపాదన చంద్రబాబు కేంద్ర దగ్గర పెట్టాలి..విభజన హామీలు నెరవేర్చుకోవాలి.. ఏపీకి ఫండ్స్ ఇప్పించుకోవాలి.. రాష్టాన్ని తాకట్టు పెట్టేలా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలి.. గత ప్రభుత్వం చేసిన పొరపాటును చంద్రబాబు గుణపాఠంగా తీసుకోవాలని నారాయణ చెప్పారు.

# మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి: అర్వింద్





నిజామాబాద్,జూన్5 (అక్షరం న్యూస్):

ప్రజలు బిజెపి పట్ల, మోడీపైనా విశ్వాసంతో తనను మరోమారు గెలిపించారని, అందుకు వారికి కృతజ్ఞతలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. మోడీ నాయకత్వంపై తెలంగాణ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అందుకే గతంలో 4 సీట్లు ఉన్న బిజెపిని 8కి చేర్చారని అన్నారు. నిజాబమాబాద్ పసుపు రైతుల సమస్య తీరిందని అన్నారు. తనను అక్కున చేర్చుకున్న రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. తను ఇచ్చిన మేరకు హామీల అమలుకు కృషి చేస్తానని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇది మోదీ కుటుంబ విజయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మోదీ కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యేలు, జిల్లా, మండల నేతలు, మోర్చా నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించారన్నారు. రైతులు, యువత, అన్నివర్గాలు ఓట్లేసి బలపరిచారని, ముఖ్యంగా మహిళలకు చేతులెత్తి దండం పెట్టడంతో పాటు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. తనకంటే ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని పేర్కొన్నారు. ఇది బృంద విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచామన్నారు. భారీ మెజారిటీతో పార్టీ ఎదుగుదలకు పునాది పడిందన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి కార్యకర్త సంబరాలు చేసుకోవాల్సిన తరుణమిదన్నారు. భాజపా తన సిట్టింగ్ సీటు నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని నిలబెట్టుకొంది. ఆ పార్టీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఇక్కడి నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అర్వింద్‌కు 5,92,318 ఓట్లు రాగా.. జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో భారాస అభ్యర్థి కవితపై 70 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందిన అర్వింద్, ఈసారి మెజార్టీని మరో 40 వేలు పెంచుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో పెద్ద సంఖ్యలో ఆధిక్యం సాధించారు. నిజామాబాద్ రూరల్, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారు చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో మాత్రం ఆయన అనుకున్న స్థాయిలో ఓట్లు రాలేదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

### ఒక్కరోజే 10మంది మృతి

రతన్‌పూర్,జూన్5: శ్రీలంకను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేశమంతా అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు నీటమునగగా.. బలమైన ఈదురుగాలులకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దేశ రాజధాని కొలొంబోలో 7 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. దీంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఒక్క రోజే 15మంది మృత్యువాత పడ్డారు. రతన్ పూర్ జిల్లాలో వరదల కారణంగా ఆరుగురు మృతి చెందగా..కొండచరియలు విరగడంతో మరో ముగ్గురు దుర్మరణం చెందారు. విపరీతమైన ఈదురుగాలులకు చెట్లు విరిగిపడడంతో ఒక్కరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా, వరదల ధాటికి మరో 15మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.దేశ రాజధాని కొలొంబోతోపాటు రతన్ పూర్ ప్రాంతాల్లో సుమారు 300 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ వరదల ధాటికి 4వేలకు పైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా.. 100కుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదే విధంగా రోడ్లు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పలు చోట్ల స్తంభాలు సైతం నేలమట్టం కావడంతో ముందస్తుగా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా పడవలతో కూడిన శ్రీలంక సైన్యం బృందాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టింది. ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. కాగా, వర్షాలు పడే ప్రాంతాల్లో ఇప్పటికే అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

## క్రికెట్ ఆడుతూ...గుండెపోటుతో యువకుడు మృతి

నిజామాబాద్,జూన్5: గుండెపోటు అంటే ఒకప్పుడు వయసు పైబడిన వాళ్లకు మాత్రమే వచ్చేది. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా పసి పిల్లల నుంచి పెద్ద వాళ్ల దాకా ఎవరికి ఎప్పుడు వస్తుందో చెప్పడం కష్టమైపోయింది. అప్పటిదాకా ఆడుతూ పాడుతూ ఉన్న వాళ్లు ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోతున్నారు. ఇలాంటి ఘటనలను ఇప్పటికే మనం చాలానే చూస్తూనే ఉన్నాం. తాజాగా నిజామాబాద్‌లో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన యువకుడు బుధవారం ఉదయం క్రికెట్ ఆడేందుకు బయటకు వెళ్లాడు. అమ్మ వెంచర్‌లో క్రికెట్ ఆడుతుండగా ఛాతిలో నొప్పి వస్తుందని కిందపడిపోయాడు. ఇది గమనించిన స్నేహితులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే విజయ్ మృతిచెందాడు.

# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

## ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు ప్రకటనతో కళకళ

ముంబయి,జూన్5: సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడడంతో భారీ నష్టాలు మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కోలుకోవడమే కాకుండా భారీ లాభాలను నమోదు చేశాయి. చరిత్రలోనే అతిపెద్ద నష్టంతో షాక్‌లోకి జారుకున్న మదుపరికి.. ఓ విధంగా కోలుకునే అవకాశం లభించింది. భాజపాకు సొంతంగా మెజారిటీ రాకపోయినా.. మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవడంతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2,500 పాయింట్ల మేర లాభపడి.. తిరిగి తన 74వేల మార్కును నిలబెట్టుకుంది. నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి.

సెన్సెక్స్ ఉదయం 73,027.88 (క్రితం ముగింపు 72,079.05) దాదాపు వెయ్యి పాయింట్ల లాభంతో ప్రారంభమైంది. కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. తర్వాత లాభాల్లోనే కొనసాగింది. కేంద్రంలో మరోసారి అధికారం ఏర్పాటు దిశగా ఎన్డీయే అడుగులు వేస్తుండడంతో సూచీలు భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,534.82 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,303.19 పాయింట్ల లాభంతో 74,382.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 778.50 పాయింట్ల లాభంతో 22,663 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.37గా ఉంది. సెన్సెక్స్‌లో అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ÷నాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.39 డాలర్లకు చేరగా.. బంగారం 2350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఔ÷ూఇ) అరుదైన ఘనత నమోదు చేసింది. కేవలం ఒక్క ట్రేడింగ్ రోజులోనే అత్యధిక లావాదేవీలు జరిపి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని ఎన్ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్‌కుమార్ చౌహాన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'బుధవారం (జూన్ 5) ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు 6 గంటల 15 నిమిషాల పాటు సాగిన



ట్రేడింగ్ సెషన్‌లో ఎన్ఎస్ఈ 1971 కోట్ల (19.71 బిలియన్) ఆర్డర్లను ప్రాసెస్ చేసింది. 28.05 కోట్ల (280.55 మిలియన్ల) ట్రేడ్‌లను నిర్వహించింది. ఒక్క రోజులోనే అత్యధిక లావాదేవీలు నిర్వహించి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది' అని పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి వైఫల్యం

### బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా



ముంబై,జూన్5: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన పదవికీ రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను బుధవారం ఆయన బీజేపీ అగ్ర నాయకత్వాన్ని పంపారు. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పదవి నుంచి తనను తప్పించాలని పార్టీకి విజ్ఞప్తి చేశారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తనకు అప్పగించాలని తన రాజీనామా లేఖలో పార్టీ అగ్రనాయకత్వాన్ని కోరారు. ఈ రోజు ఉదయం ముంబైలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బివానుఖులే అధ్యక్షతన ఆ పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఆ క్రమంలో ఈ ఎన్నికల్లో బీజేపీ అతి తక్కువ సీట్లు గెలుచుకుంది... అలాగే ఓటింగ్ శాతం కూడా భారీగా తగ్గింది... ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 23 స్థానాల్లో విజయం సాధించింది.

కానీ ఈ సారి అంతకు మించి సీట్లు గెలుచుకోక పోగా 14 సీట్లకు ఎందుకు కోత పడిందనే అంశాలపై ఈ సమావేశంలో వాడి వేడిగా చర్చ జరిగింది. అదీకాక ఈ ఏడాది నవంబర్ తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తనను డిప్యూటీ సీఎం పదవి నుంచి తప్పించాలంటూ పార్టీ అగ్రనాయకత్వానికి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాజీనామా లేఖ పంపారు. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ 9 స్థానాల్లో నెగ్గింది. ఇక కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో, శివసేన ఉద్దవ్ ఠాక్రే 9 స్థానాల్లో, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ 8 స్థానాల్లో గెలిచింది. అయితే 2019 లోక్ సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో బీజేపీ 23 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే.

# రెఫరెండం అన్న సిఎం రేవంత్ రాజీనామా చేయాలి

## మోడీపై విశ్వాసంతోనే 8 సీట్లు గెలుపు: డికె అరుణ

హైదరాబాద్,జూన్5 (అక్షరం న్యూస్):

పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అన్న సిఎం రేవంత్ రెడ్డి తక్షణం రాజీనామా చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇకపోతే సిఎం సొంత జిల్లాలో ఓటమి చెందారని అనరారు. మోడీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించి ఓటేశారని, అందుకే తామె 8 సీట్లు గెలిచామని అనరారు. కేంద్ర మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయడం లేదని.. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని చెప్పారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు .. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాజీనామా చేసి తప్పుకోవడం కాదని.. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలైనందుకు సీఎం పదవి నుంచి రేవంత్ వైదొలగాలన్నారు. భారాస ఆత్మబలిదానం చేసుకుని భాజపాను గెలిపించిందని రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఓడిపోతే అభివృద్ధి జరగదని చెప్పారు. అక్కడ ఆయనే అభ్యర్థిలా వ్యవహరించారు. కొందరు నేతలు కర్ణాటక నుంచి వచ్చి ఎన్నికల్లో డబ్బులు పంచారు. రాష్ట్రంలో భాజపాకు 10 సీట్లు వస్తాయని అంచనా వేశాం.. కానీ 8కి పరిమితం అయ్యాం. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ మోదీ అభివృద్ధి నినాదం వెళ్లింది. భాజపాను అడ్డుకునేందుకు రిజర్వేషన్లు తీసేస్తారంటూ రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంతో ఇక్కడి ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరించాలని డీకే అరుణ అన్నారు.



## బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్: మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్5: బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్లు అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడించారు.

## బండి సంజయ్ అఖండ విజయంతో విజయోత్సవ సంబరాలు

- బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ
- యువకుల బైక్ ర్యాలీ



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 05 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ విజయం సాధించడంతో బుధవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామం బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్, బూత్ అధ్యక్షులు పాశం వెంకన్న, ఇజ్జగిరి హరీష్, అన్నాడి రమణారెడ్డి బీజేవైఎం అధ్యక్షులు పాశం అనిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.తెలంగాణలో బీజేపీ అనూహ్యంగా పుంజుకొని ఎనిమిది స్థానాల్లో విజయం సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇక తెలంగాణలో బీజేపీ బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుందన్నారు. సంజయ్ విజయానికి కృషి చేసిన ఓటర్లు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలంపల్లి లో జనసేన నాయకుల సంబరాలు



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 05 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో పడాల ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.పవన్ కళ్యాణ్ అఖండ విజయాన్ని అందించిన పిఠాపురం ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు న్యాయమైన పరిపాలన అందించేందుకు పవన్ కృషి చేస్తారని జనసేన పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పడాల ప్రసాద్ గౌడ్ తెలిపారు.రానున్న రోజులో తెలంగాణ లో జనసేన పార్టీ ని ముఖ్యంగా ఇదే స్పూర్తితో మానకొండూరు నియోజకవర్గం లో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి పడాల ప్రసాద్ గౌడ్, జనసేన కార్యకర్తలు, పప్పు వెంకటేష్, రెడ్డి శ్రీనివాస్, రాము పడాల, లక్ష్మణ్ ఎలగందుల, ప్రశాంత్, ప్రేమ్ కుమార్, కిట్టు, బిజెపి నాయకులు బుడిగె నరేష్, రాపర్తి రవీందర్, కాశ వేణి, రాజు, బండారి మల్లేశం, భూమా శ్రీనివాస్, ఊప్పారపు సురేష్, బుడిగ పర్శరాములు, పప్పు కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై బాధ్యతను పెంపొందించుకోవాలి : ఉప కమిషనర్ రవి కుమార్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 05 / అక్షరం న్యూస్

విద్యార్థి దశ నుంచే పర్యావరణం పట్ల బాధ్యతను పెంచుకోవాలని రాజేంద్రనగర్ ఉప కమిషనర్ రవి కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జివిపి ఎలిమినేట్ సైట్‌లో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అత్తాపూర్, డ్రాయింగ్ పోటీ-భూముల పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే అంశంపై రాజేంద్రనగర్‌లోని ప్రేరణ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్త లేకుండా జివిపిని అందించినందుకు ఎస్ఎఫ్ఎ వెంకటేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పర్యావరణ పరిరక్షణమే మనమే స్వచ్ఛందంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ జీఎం శ్యాంసుందర్ నాయక్, జెడ్ఎస్ఐ ఇంచార్జి డా. దీపా జైస్వాల్, డై ఎస్‌డబ్ల్యుఎం శ్రీనివాసులు, యుబిడి మేనేజర్ ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టిపిసి లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



జ్యోతి నగర్ జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

డైరెక్టర్ ఆపరేషన్స్ ద్వారా పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ మరియు సందేశం నిర్వహణతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ మన పర్యావరణాన్ని కాపాడేందుకు నీటి సంరక్షణ మరియు చెట్ల పెంపకం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుండి %ణ%7 బ్లాక్ వరకు ప్రభాత్-భేరి నిర్వహించారు. ఈడితోపాటు జనరల్ మేనేజర్లు ఇతర ఉద్యోగులు మరియు టౌన్‌షిప్ నివాసితులు సామూహిక చెట్ల పెంపకాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనితా రెడ్డి





హన్మకొండ జిల్లా /బాల సముద్రం /అక్షరం న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ మరియు ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన స్వధార్ మహిళా ఆశ్రమంలో పర్యావరణ పరిరక్షణ లో మానవ పాత్ర అను అంశంపై అవగాహన కార్యక్రమం అలాగే వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. డాక్టర్ అనితా రెడ్డి పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. పర్యావరణను కాపాడుకోకపోతే రానున్న కాలంలో జీవించడం కష్టం అని మనం బాద్యత తప్పితే కోరి కష్టాలు తెచ్చుకోవడమేనని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. మన జీవన విధానాలతో పర్యావరణం కాలుష్యమవడం,ప్లాస్టిక్ వినియోగము, చెట్లను నరకడం వలన అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుందనీ తెలిపారు. ఆధునిక యంత్రాలు వినియోగం పెరగడం, నియంత్రణ లేకపోవడం, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు అధికంగా వాడటం... తద్వారా భూగోళం వేడెక్కి జీవ రాశులకు పెద్ద ముప్పు వాటిల్లుతోంది. కావున ప్రతి ఒక్కరూ చెట్లను, వివిధ జీవ జాతులను పరిరక్షించాలి, ప్లాస్టిక్, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు తక్కువగా వాడి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రతి పౌరుడు భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి, ప్రతి పౌరుడు జంతువుల్ని, వృక్ష జాలాన్ని పరిరక్షించుకోవాలి. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు విరివిగా అవలంభించాలి, అంతరించే ప్రమాదం ఉన్న జీవ జాతులను పునః ప్రతిష్ట చేసి రక్షించాలి. విద్యార్థులు, యువత, ప్రజల్లో అవగాహన కలిగించాలి జీవులని మనం రక్షిస్తేనే జీవ వైవిద్యం మనల్ని రక్షిస్తుంది. సకల ప్రాణకోటి మనుగడ నిరంతరాయంగా సాగుతుందని పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించి అనంతరం వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, స్వధార్ నిర్వహకురాలు శైలజ పాల్గొన్నారు





## బీజేఎంసీలో వీధికుక్కల సమస్యను పరిష్కరిస్తాం : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 05 / అక్షరం న్యూస్ : బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో వీధికుక్కల బెడద సమస్యను పరిష్కరిస్తానని కార్పోరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. వికాస్ నగర్ కాలనీలో ఓ పిచ్చికుక్క ఇద్దరు చిన్న పిల్లల్ని, ఒక మహిళను చాలా దారుణంగా కరవడంతో విషయం తెలుసుకున్న మేయర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అసలే వర్షాకాలం రానున్న నేపథ్యంలో వీధుల్లోకి చిన్నపిల్లలను విడిచిపెట్టవద్దన్నారు. కుక్కలు దాడి చేసే ప్రమాదం ఉందన్నారు. కార్పోరేన్‌లో వీధికుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు కార్పోరేషన్‌లో అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే బాధితులకు తక్షణ సాయం కింద తగినటువంటి వైద్య చికిత్స కోసం చర్యలు తీసుకుంటానన్నారు.

## బండి సంజయ్ గెలుపు అభిమానులు సంబరాలు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 5 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల ముచ్చర్ల గ్రామంలో మంగళవారం రోజున బిజెపి పార్లమెంట్ సభ్యునిగా రెండవసారి బండి సంజయ్ భారీ మెజారిటీతో గెలవడంతో బిజెపి నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుర్గేష్.నాయకులు రమేష్.మహేష్.బాల్ నర్స్.శంకర్ రెడ్డి. నసింహులు.వంశీ. ప్రవీణ్. భూమలింగం..తదితరులు పాల్గొన్నారు

## రాయల్ గ్రాండ్ రెస్టారెంట్‌లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ తనిఖీలు...





ఖమ్మం /తల్లాడ జూన్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం స్థానిక మమత హాస్పిటల్ రోడ్ లోని రాయల్ గ్రాండ్ రెస్టారెంట్‌లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఒక వ్యక్తి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదకర కెమికల్స్ వాడరాదని నిర్వహకులకు సూచించారు. లోపాలను సరిదిద్దడానికి నిబంధనల ప్రకారం ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కారం, అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి, ల్యాబ్ కు పంపించినట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి తగుచర్యలు చేపట్టనున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.

## ఏజెన్సీలో వికసించిన విద్యా కుసుమం పుల్సం శ్రీశాంత్

- నీట్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభా
- ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరిలో 488 వ ర్యాంక్
- పలువురి ప్రశంసలు...



మహబూబాబాద్/పాఖాల కొత్తగూడ /జూన్ 05/అక్షరం న్యూస్:-

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లక్ష్మీపురం(గుంద్ర పల్లి) గ్రామానికి చెందిన పర్యావరణ ,వన ప్రేమికుడు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓటాయిలో ఆంగ్ల ఉపాధ్యాయుడు డాక్టర్ పులుసం సాంబయ్య - సుజాత దంపతుల చిన్న కుమారుడుపులుసం శ్రీశాంత్ రామ్ %వీదీదీూ ు దీఱూ% కోర్సు ల కొరకు %చీూ% దేశ వ్యాప్తంగా నిర్వహించిన %చీజుజు% -2024 ప్రవేశ పరీక్షలో 720 మార్కులకు గాను 604 మార్కుల తో అల్ ఇండియా %ుూ% కేటగిరి 488 ర్యాంక్ మొదటి ప్రయత్నం లోనే సాధించాడు.మెడికల్ కాలేజి లో అడ్మిషన్ పొంది డాక్టర్ కాబోతున్నందుకు అతని తల్లిదండ్రులు వారి గ్రామస్తులు పుల్సం శ్రీశాంత్ రామ్ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వివేక్...

- మూడు జిల్లాల్లో ఒక్కడే వంశీ గెలుపు...
- కలిసికట్టుగా పని చేసిన ఎమ్మెల్యేలు



జ్యోతి నగర్ జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గత 2023 అక్టోబర్ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిన గడ్డం వివేక్ చెన్నూర్ నుంచి వంశీకి పెద్దపల్లి నుంచి తన టికెట్ ఇవ్వాలని హామీ తీసుకున్నారు. అయితే అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా చెన్నూరు నుంచి వివేకు పోటీ చేసి బాల్క సుమన్ పై ఘన విజయం సాధించారు. ముందే టికెట్ తీసుకున్న బెల్లంపల్లి అభ్యర్థి గడ్డం వినోద్ కూడా ఘన విజయం సాధించారు. అయితే పార్లమెంటు ఎన్నికల్లో గడ్డం వివేక్ తన కుమారుడు టికెట్ ఇవ్వాలని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి కూడా టికెట్ ఇవ్వడానికి మొగ్గు చూపిన తరుణంలో ఒకే కుటుంబానికి మూడు టికెట్లు అని కొందరు మాదిగలకే ఇవ్వాలని మరికొందరు ఇలా చాలా అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.ఎమ్మెల్యేలలో కూడా భిన్న స్వరం వినిపించింది. అయితే వంశీ కన్నా గెలిచే నాయకుడు ఎవరూ లేకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడంతో వంశీకి ఎట్టకేలకు టికెట్ లభించింది. కచ్చితంగా గెలిచి వస్తానని వివేక్ అధిష్టానానికి హామీ ఇచ్చారు. దాంతో పట్టుదలగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో కలిపి గెలుపు వ్యూహాలు రచించారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలతో సమావేశం కావడం వారికి పూర్తి బాధ్యతలు అప్పగించడం ఎమ్మెల్యేలు కూడా పూర్తిస్థాయి సమయానికేటాయించి మనస్ఫూర్తిగా పనిచేయడంతో ధర్మపురి మినహా అన్ని నియోజకవర్గాల్లో భారీ మెజార్టీ సాధించారు. గడ్డం వంశీ లక్ష 30 వేల ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పై గెలుపొందారు. అయితే పరిసర జిల్లాలోని కరీంనగర్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ నిజాంబాద్ లో ధర్మపురి అరవింద్ అదిలాబాదులో బిజెపి అభ్యర్థి జీ నగేష్ విజయం సాధించారు. పెద్దపల్లి లో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీ కి మరింత బలం చేకూర్చినట్టయింది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్లకు వివేక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరుస ఎన్నికల్లో వివేక్ కుటుంబం గెలవడంతో.. వారికి కలిసి వచ్చినట్టు అయింది. 2014లో వివేక్ ఓడిపోవడం 2019లో టిఆర్ఎస్ చివరి క్షణంలో టికెట్ ఇవ్వకపోవడం వరుసగా 10 ఏళ్లు రాజకీయ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## చిరుత సంచారం! భయాందోళనలో గ్రామ ప్రజలు

- విషయం తెలుసుకొని గ్రామానికి వచ్చిన అటవీశాఖ సిబ్బంది గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వెను తిరిగిన వైనం!
- బిక్కుబిక్కుమంటున్న ప్రజలు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 05(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 9 గంటలకు చిరుతపులి సంచరించినట్టు సీసీటీవీ ఫుటేజీ లో ప్రత్యక్షమైంది గత కొద్దిరోజుల క్రితం పొత్కపల్లి గ్రామ సమీపంలో ఓ చెరువులో సాయంత్రం 7:00 కు ఓ గొర్ల కాపరికి చిరుత కనిపించడంతో కేకలు పెట్టి అప్రమత్తం అవడంతో కనిపించకుండా పోయిందని దాంతో కొంతమంది గ్రామస్తులు కాగడాల తో వెతుకులాడడం జరిగిందని అది ఎక్కడో జాక్కోని ఉండి మళ్ళీ బుధవారం సాయంత్రం తొమ్మిది గంటలకి సీసీటీవీ ఫుటేజీలు ప్రత్యక్షమవడం గ్రామ ప్రజలు అదే విధంగా మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఈ చిరుత ఇంత సంచరిస్తున్న ఎవరికి హాని చేయకపోవడం ఓ విశేషం

వివరాలకు వెళ్తే

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో చిరుత సంచారం

%-% సీసీ ఫుటేజ్ కి చిక్కిన చిరుత పులి విజువల్స్

%-% ఫారెస్ట్ అధికారులకు ఉన్నతాధికారులకు సమాచారం అందించిన పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి పొత్కపల్లి గ్రామంలోని రైల్వే గేట్ 29 సమీపంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు వెల్లడైంది పొత్కపల్లి గ్రామంలోని ఖలీల్ తన ఇంటి సమీపంలో సీసీ కెమెరాలను అమర్చుకోగా ఖలీల్ పెంచుకుంటున్న పెంపుడు పిల్లి కనపడకపోవడంతో సిసి ఫుటేజ్ ని చూస్తుండగా చిరుత పులి సంచరిస్తున్న విజువల్స్ బయటపడ్డాయి. దీంతో పోలీసులకు సమాచారం అందించగా పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తన పోలిస్ సిబ్బందిని సంఘటన స్థలాన్ని పరిశీలించమని పంపగా సి సి ఫుటేజ్ ని పరిశీలించి ఎస్ఐ అశోక్ రెడ్డికి సమాచారం అందించారు. సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఫారెస్ట్ అధికారులతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకొని చిరుతకు సంబంధించిన పూర్తి సమాచారం విజువల్స్ తీసుకొని గ్రామ ప్రజలను ఎలాంటి అప్రమత్తం చేయకుండానే వెళ్లిపోవడం ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉద రాత్రి 9 గంటలకి గ్రామంలోకి వచ్చిన చిరుత ఏ క్షణానైనా ఎవరిపై పడుతుందో అర్థం కావడం లేదని సాయంత్రం అయితేనే బయటికి వెళ్లాలంటే జంకుతున్నారని అలాంటి విషయాన్ని అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసం అని గ్రామ ప్రజలు కోరుతున్నారు వెంటనే ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకొని చిరుతపులని పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ధర్మపురి మినహా ఆరు చోట్ల కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ

**మంథని మినహా అన్నిచోట్ల బిజెపి రెండవ స్థానం**





జ్యోతి నగర్ జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డ వంశీ లక్ష 30 వీళ్ళ మెజారిటీతో విజయం సాధించగా తన సమీప ప్రత్యర్థి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కన్నా ఎక్కువ ఓట్లు సాధించారు. మంథని నియోజకవర్గంలో గోమాస శ్రీనివాస్ మూడో స్థానంలో ఉండగా కొప్పుల ఈశ్వర్ రెండో స్థానంలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకి మంథనిలో శ్రీధర్ బాబు మంత్రి తన ఉనికి చాటుకుంటూ 56 వేల మెజార్టీ సాధించి పెట్టారు. మంథనిలో గడ్డం వంశీకి 87, 237 ఓట్లు రాగా కొప్పుల ఈశ్వర్ కు 34 వేల 156 గోమాస శ్రీనివాస్ కు 32, 711 ఓట్లు మాత్రమే వచ్చాయి. మంథనిలో గోమాస శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. స్థానికుడైనప్పటికీ రామగుండంలో కొప్పుల ఈశ్వర్ కు కేవలం 27, 578 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకి రెట్టింపుగా 55, 472 ఓట్లు వచ్చాయి. అయితే బిజెపికిన్నడు లేని విధంగా 45 వేల 341 ఓట్లు భారీ ఎత్తున ఓట్లు పోలయ్యాయి. మున్నటి అసెంబ్లీలో 13 వేల ఓట్లు రాగా పార్లమెంటు ఎన్నికల్లో మూడు రెట్లు పెరిగాయి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకి 55, 472 ఓట్లు పోల్ అయ్యాయి. రామగుండంలో వంశి కి 10, 000 మెజార్టీ దక్కింది పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థికి 74 వేల91 రాగా బిజెపి అభ్యర్థికి 68, 766 ఓట్లు రాగా టిఆర్ఎస్ అభ్యర్థికి కేవలం 27, 272 ఓట్లు మాత్రమే లభించాయి. పెద్దపల్లి లో వంశీకి 6000 లీడ్ వచ్చింది మంచిర్యాల నియోజకవర్గంలో వంశీకి 20వేల మెజార్టీ వచ్చింది వంశి కి 791 రాగా గోమాస శ్రీనివాస్ కు 59, 716 ఓట్లు వచ్చాయి ఇక కొప్పుల ఈశ్వర్ కు అత్యల్పంగా 216 ఓట్లు మాత్రమే లభించాయి. చెన్నూరులో 26, 000 బెల్లంపల్లిలో 25వేల మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి లభించింది చెన్నూరు లో వంశీకి 59, 4859 ఓట్లు దాకా శ్రీనివాస్ కి 33, 75 ఈశ్వర్ కు 26, 743 ఓట్లు వచ్చాయి. బెల్లంపల్లిలో వంశీకి 57 వేల 157 రాగా శ్రీనివాస్ కు 32 5 77 ఓట్లు వచ్చాయి. ఈశ్వర్ కు 22, 453 వచ్చాయి. ధర్మపురి లో మాజీ మంత్రి మాజీ మూడుసార్లు ధర్మపురి నుంచి శాసనసభ్యులు కొప్పుల ఈశ్వర్ కు 32 వేల 075 ఓట్లు , కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి 57, 633 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో బిజెపి ఆధిక్యత ప్రదర్శించి 66, 200 కోట్లు గోమాస శ్రీనివాస్ సాధించాడు. పెద్దపల్లి నియోజకవర్గంలో మొత్తం పది లక్షల 96, 20 ఓట్లు పోల్ కాగా 725 ఓట్లు చెల్లలేదు. 5711 ఓట్లు నోటాకు పోలయ్యాయి. ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో ఎం వేణుగోపాల్ 5223 ఎం నరేష్ 5007, రమేష్ 4314 ఓట్లు సాధించారు

## డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 05 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని పద్మ శ్రీ హిల్స్ లో రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన డ్రైనేజీ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రజలకు ఎలాంటి సమస్యలుఉన్నా సత్వరమే తెలియజేయాల్నారు. డ్రైనేజీ లైన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని దశలవారిగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి, విక్రమ్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీకి ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ పర్ఫామెన్స్ అవార్డు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 05 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, కిచెన్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ప్రతిభ కనబరచడంతో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ పర్ఫామెన్స్ అవార్డు మున్సిపాలిటీని వరించింది. వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డేను పురస్కరించుకొని బుధవారం ఈ అవార్డును కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు ఈఎఫ్ఎస్టీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణిప్రసాద్ అవార్డును అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ హుడాకాలనీలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చెత్తను బికిట్స్ చేయడం, ప్లాస్టిక్ వేస్ట్ నుంచి గ్రాండ్యూల్‌గా కన్వర్ట్ చేయడం, కిచెన్‌వేస్ట్‌ను వర్మీకంపోస్ట్ చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. అందుకే మున్సిపాలిటీకి అవార్డు దక్కిందన్నారు. ఇదే ఉత్సాహంతో మరింత పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ దివ్య జ్యోతి, ఏఈఈ సాయి మౌనిక, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్ పాల్స్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 5/ అక్షరం న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె రాజేష్ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్సీ- బేతం సింగ్, డి ఈ- జీవన్ కుమార్, ఏ డి ఈ- వేణు ఏ ఈ - రాజారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కే అబ్రహం మాట్లాడుతూ పర్యావరణం సుభిక్షంగా ఉండాలని కోరారు. మారుతున్న జీవన విధానంలో ప్రకృతిలో రోజురోజుకీ పొల్యూషన్ పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలను తప్పకుండా పెంచాలని కోరారు. విద్యార్థి దశనుండే పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు చెట్ల యొక్క ప్రాధాన్యతను తెలిసే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా సెంట్ పాల్స్ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు

# విద్యా,వైద్యరంగాలను సంస్కరించాలి

**గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి**

**సంకీర్ణ ప్రభుత్వం దీన్నొక బాధ్యతగా తీసుకోవాలి**

న్యూఢిల్లీ,జూన్5( అక్షరం న్యూస్ :

దేశంలోనిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమానాతలను రూపుమాపేందుకు సంకీర్ణ పాలకులు చిత్తశుద్దితో కృషి చేయాలి. ఇప్పుడు కేవలం బిజెపి పాలనలాగా కాకుండా ఎన్‌డిఎ పాలనలాగా అన్ని పార్టీలు బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంది. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసు కోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. గ్రామాలను విద్య,వైద్యపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చేయాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం,

అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రజలు సంపూర్ణత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటి స్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు.ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. ఇంతగా డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో గమనించాలి. రాజకీయాలు చేసేవారికి వస్తున్న డబ్బుపై దృష్టి సారించాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకు రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని గుర్తించాలి.

# మెడికల్ ఫలితాల్లో న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ ..







- **ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు..**
- **విద్యార్థులు అభినందించిన...వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్**

ఖమ్మం/ వైరా జూన్ 5 (అక్షరంన్యూస్)

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన మెడికల్ ఫలితాల్లో వైరాకు చెందిన న్యూ లిటిల్ ఫర్ స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ కళాశాలకు చెందిన ఎక్కిరాల కీర్తి ఆల్ ఇండియాలో 2061 గుడి పూడి ఉదయ భాస్కర్ 4324 ఉంద్రు అజయ్ బాబు 21270 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మిఠాయి తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా ప్రాంతం విద్యార్థులకు న్యూ లిటిల్ ఫర్ స్కూల్ విద్యా నాణ్యమైన విద్యను అందిస్తుందని చెప్పారు. ఖమ్మం జిల్లాకే ఈ విద్యాసంస్థ తలమానికంగా నిలిచిందని కొనియాడారు. మొదటి బ్యాచ్ లోనే ఐఐటి ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి విద్యాసంస్థలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు మెడిసిన్ లో సీట్లు సాధించటం వైరా కే గర్వకారణం అని అన్నారు. ఈ విద్యా సంస్థ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి వైరా కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.కరస్పాండ్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు మాట్లాడుతూ తమ కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థులు నీట్ పరీక్షకు క్రమశిక్షణతో కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థకే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల కళాశాల విద్యార్థులు పోటీ పరీక్షలు మరిన్ని ర్యాంకులు సాధిస్తారని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి నాయకులు కట్ల రంగారావు డైరెక్టర్లు డాక్టర్ కాపమురళీకృష్ణ కుర్ర సుమన్ లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యాంబాబుఅధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**వైరా లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు..**

వైరా లయన్స్ క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి దంపతుల కుమారుడు ఉంద్రు అజయ్ బాబు నీట్ పరీక్షలో ర్యాంకు సాధించడం ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల లయన్స్ సభ్యులు అభినందనలు తెలియజేసారు. అభినందనలు తెలిపిన వారిలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత వర్తకసంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు సభ్యులు మరికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరరావు కొత్త వెంకటేశ్వరరావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు హనుమాయమ్మ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ ట్రెజరర్ తోటకూర శ్రీకాంత్ లగడపాటి రాజ్యలక్ష్మి ఉయ్యూరి రామకృష్ణ తదితర అభినందనలు తెలియజేసి అభినందించారు.

# సంకీర్ణ రాజకీయాలను మోడీ అలవర్చుకోవాలి !



న్యూఢిల్లీ,జూన్5( అక్షరం న్యూస్ :

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపికి ముఖ్యంగా మోడీ ద్వయానికి ఓ హెచ్చరిక లాంటివి. తమకు తిరుగులేదని వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు నేతలకు ఫలితాలు మింగుడు పడనివే. 400 సీట్ల లక్ష్యంతో ఎన్నికల సమరంలో దూకిన వీరు కనీస మద్దతును కూడా తెచ్చుకోలేక పోయారు. దీంతో అసలు సిసలు ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పుడు ఏర్పడబోతోంది. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ సంకీర్ణ ప్రభుత్వానికి కొత్త. గత రెండు పర్యాయాలు పూర్తి మెజార్టీతో పాలన చేపట్టిన మోడీ ద్వయం, ఎన్‌డిఎ మిత్రపక్షాలను పురుగుల్లా చూశారు. వారికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. పార్లమెంట్ లోపలా, బయటా వారికి విలువ ఇవ్వలేదు. కానీ ఇప్పుడలా కాదు. సంకీరణ ప్రభుత్వం ఏర్పాటులో అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే ఎందుకింత తక్కువగా సీట్లు సాధించారో కూడా చర్చించాలి. ప్రజలు క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులను ఈ ఇద్దరూ ఏనాడూ చర్చించలేదు. పార్టీ వేదికలపైనా ప్రస్తావించలేదు. తాము పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్నచందంగా ముందుకు సాగారు. నిర్ణయం ఏకపక్షంగా తీసుకోవడం, అమలు చేయడం చేశారు. జిఎస్టీని అద్భుతమైన బ్రహ్మపదార్థంగా చూపారు. దానివల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పక్కన పెట్టారు. ఇన్‌కమ్ టాక్స్ బాధలను పట్టించుకోలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. అలాగే ధరల పెరుగుదల, మందుల ధరల పెరుగుదలను పట్టించు కోవడం లేదు.

ఈ దేశంలో ఏం జరిగినా మాకెందుకులే అన్న రీతిలో పాలన సాగింది. ఇప్పుడీ వ్యవహారాలు సాగకుండా ఎన్‌డిఎ నేతలు కట్టడి చేయాలి. అసలుసిసలు సమస్యలపై నిర్మాణాత్మక దృష్టి పెట్టాలి. ముందుగా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొల్పాలి. పార్టీ ఎంపిల అభిప్రాయాలను తీసుకోవాలి. పార్లమెంటులో విపక్షాల చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిర్ణయాలపై పార్లమెంటులో సమగ్రంగా చర్చించ డం అలవచర్చుకోవాలి. ఇకపోతే విపక్షం కూడా ఇప్పుడు బలంగా ఉంది. గతంలో లాగా ఇష్టం వచ్చినట్లు చేద్దామంటే కుదరదు. ఎన్‌డీఏ కూటమి మరోసారి విజయం సాధించినా..పెద్దగా తమకు బలం లేదని, తాము సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని నరేంద్ర మోదీ గుర్తుంచుకుని పాలన సాగించాలి. ఇకపోతే మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా మోడీ తొలి ప్రధాని నెహ్రూ రికార్డు సమం చేయను న్నారు. ఈ క్రమంలో ఆనాడు నెహ్రూ సాధించిన విజయాలను గుర్తించి అందులో కొన్నయినా సాధించ గలగాలి. నదుల అనుసంధానం, వ్యవసాయ పురోభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం వంటి విషయాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. మిత్రపక్షాల సాయంతోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది కనుక వారి మాటలకు విలువ ఇవ్వాలి. అలాగే బిజెపిలోని ఎంపిలకు, సిఎంలకు విలువ ఇవ్వాలి. ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగడం మోడీ అలవర్చుకోవాలి. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేయాలి. కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగు పర్చాలి. రాష్ట్రాలకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన నిధులు విడుదల కావాలి. అభివృద్ధికి సంబంధించిన పనులను వేగాంగా అమలు చేయడం అలవర్చుకోవాలి.

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించ లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న కారణంగా ఇంతకాలం సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల

ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతామంటే ఇప్పుడు కుదరదని మోడీ గుర్తించాలి.

రాష్ట్రాల సిఎంలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారిచ్చే విలువైన సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ సమస్యలపై ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. ఉమ్మడి నిర్ణయాలతోనే ఇది సాధ్యమవుతుంది. అందువల్ల మోడీ ద్వయం ఇక సంకీర్న పాలనకు మానసికంగా సిద్ధపడి ముందుకు సాగాలి. గతంలో లాగా ఏకపక్ష నిర్ణయాలు తగవని గుర్తించాలి. ప్రజల కోణంలో నిర్ణయాలు ఉండాల్సిందే. ఎన్‌డిఎ పక్షాలు కూడా పాలనపై పట్టు తప్పకుండా నిఘా పెట్టాలి.

# రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్

### సమర్థంగా తిప్పికొట్టడంలో బిజెపి వైఫల్యం

న్యూఢిల్లీ,జూన్5(అక్షరం న్యూస్)

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్‌డికు గట్టి పోటీని ఇచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యంలో మోడీ ద్వయం అన్నీ మరచి రాజకీయాలు చేశారు. ఎదుటి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడం, వారిని కేసుల్లో ఇరికించి లోపల పెట్టడం వంటటి దుశ్చర్యలను ఇకనైనా మానుకోవాలి. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడం జరగకుండా చూసుకోవాలి. సంకీర్ణ పార్టీలు కూడా బాధ్యతగా నడుచుకోవాలి. ఎన్నికల్లో ఓటమికి గల అంశాలను బిజెపి విశ్లేషించుకుని ముందుకు సాగితే మంచిది. ప్రధానంగా యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది. ఈ మూడు రాష్ట్రాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ బీజేపీపై అనేక అంశాలు ప్రభావం చూపినప్పటికీ.. ప్రధానంగా రిజర్వేషన్ల అంశం వెంటాడింది. దేశంలో ఆదివాసీలు, దళితుల జనాభా ఎక్కువ కాగా.. గత రెండు ఎన్నికల్లోనూ ఆ రెండు సామాజిక వర్గాలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. కానీ.. ఈ దఫా ఎన్నికలకు ముందు కొంతమంది బీజేపీ నేతలు రిజర్వేషన్లపై చేసిన కామెంట్స్ విపక్షాలకు ప్రాణం పోశాయి. రాజ్యాంగాన్ని మార్చివేస్తామన్న బీజేపీ నేతల మాటలను ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి. రిజర్వేషన్లను రద్దు అంశాలన్ని ఇండి కూటమి మారుమూల ప్రాంతాల్లోకి బలంగా తీసుకెళ్లింది. దాంతో.. తమ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభావం

చూపిస్తుందన్న ఆందోళనతో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. అయితే.. కాంగ్రెస్ విమర్శలను ప్రధాని మోదీతోపాటు అగ్రనేతలు తిప్పికొట్టినా పార్టీ యంత్రాంగం ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైంది. పార్టీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, భారత రాజ్య వ్యవస్థ అప్రజాస్వామిక స్వభావం, లోపభూయిష్టమైన ఆర్థికాభివృద్ధి నమూనా, మన అస్తిత్వ ప్రాకృతిక ప్రాతిపదికల విధ్వంసం... ఈ సమస్యల మూలాలు మన రిపబ్లిక్ నిర్మాణ వ్యవస్థల్లో ఉన్నాయి. వాటికి ప్రధాన బాధ్యత దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీదే. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత అవి మరింతగా విషమించాయి. పర్యవసానంగా దేశ పురోగతి బాగా కుంటువడింది.



గవర్నర్ వ్యవస్త వివాదాస్పదంగా మారింది. ఇందిరాగాంధీ హయాంలో అధికరణ 356ను తరచుగా ఉపయోగించడం జరిగిందని కూడా బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శత్రుత్వ భావంతో వ్యవహరించడం జరిగింది. ఇప్పుడది మానుకోవాలి. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల న్యాయబద్ధ హక్కులను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. గవర్నర్లుగా నియమితులయిన పెద్ద మనుషులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను చికాకు పెట్టేలా చీటికీ మాటికీ అనేక అవరోధాలు కల్పిస్తున్నారు. ఇదిలావుంటే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతోనూ బీజేపీ భారీ మూల్యం చెల్లించుకున్నట్లే తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్ర నేతలంతా తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ పెద్దయెత్తున ప్రచారం చేశారు. ఎక్కడికి వెళ్లినా.. ఏ సభలో మాట్లాడిన.. బీజేపీ అగ్ర నేతలంతా ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామని ఘంటాపథంగా చెప్పడంతో ఆయా వర్గాల్లో భయాందోళన నెలకొంది. దాంతో.. ముస్లిం వర్గాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేసినట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. దానికి.. యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో సీట్లు తగ్గడమే నిదర్శనమని అంచనా వేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతో బీజేపీకి మేలుకంటే కీడే ఎక్కువ జరిగిందని చెప్పుకొస్తున్నారు. రిజర్వేషన్లకు ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని భావించిన ఆయా వర్గాలు.. బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయడం.. కాంగ్రెస్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది. ఇంకా చెప్పాలంటే.. యూపీలో కాస్త ముస్లిం ఓటర్లు ఎక్కువ. గత ఎన్నికల్లో యూపీలోని మెజార్టీ ముస్లింలు బీజేపీని ఆదరించారు. గంపగుత్తగా కమలం పార్టీ ఖాతాలో ఓట్లు వేశారు ముస్లింలు. కానీ.. ఈ ఎన్నికల్లో ఎప్పుడైతే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదాన్ని బీజేపీ భుజానకెత్తుకుందో అప్పటినుంచి ఆయా వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో.. గతంలో బీజేపీకి ఓట్లు వేసిన ముస్లిం వర్గాలు.. ఈ సారి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని.. ఇండి కూటమి వైపునకు మళ్లారు. దాంతో.. టా÷-గ్గ÷ట్ 400 సీట్లు అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం 300 మార్క్‌ను కూడా దాటలేకపోయిందని చెప్పొచ్చు. యూపీ, బెంగాల్, మహారాష్ట్రలో ముస్లిం ఓటర్లు ఎక్కువ ఉండగా.. అయా రాష్ట్రాల్లో బీజేపీ అనుకున్న రేంజ్‌లో సీట్లు సాధించలేకపోయింది.

# అక్రమాలపై ప్రజల త్రివిక్రమావతారం

### అహంకారంపై అంకుశం

### తెలంగాణ తరహాలోనే ఎపిలోనూ తీర్పు

### ప్రజల నాడి ప ట్టలేక పోయిన వైకాపా నేతలు

అమరావతి,జూన్5(అక్షరం న్యూస్)

ప్రజలు కేవలం డబ్బుల పందేరాన్ని కాకుండా అభివృద్ధిని కూడా కోరుకుంటారని, అలాగే అరాచకాలను సహించరని ఎపి ప్రజలు స్పష్టం చేశారు. జగన్ ఇంత ఘోరంగా ఓడిపోవడానికి ఈ రెండూ కారణమని రాజకీయ వేత్తలు విశ్లేషిస్తున్నారు. ÷-రశాంత్ కిశోర్ ముందే ఈ విషయం చెప్పారు. కేవలం డబ్బులు పందేరం చేసి, అభివృద్ధిని పక్కన పెట్టరాదన్నారు. అలాగే నిరంకుశ, అక్రమాలను కూడా సమించరని అర్థం అయిపోయింది. ప్రజలు దేనినైనా సహిస్తారు కానీ.. అహంకారాన్ని ఉపేక్షించబోరనడానికి తెలంగాణ, ఏపీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమకు తిరుగులేదు అన్ని స్థానాల్లో విజయం మాదే.. అభ్యర్థికంటే తనను చూసే ఓటేస్తారని తెలంగాణలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ భావించారు. కానీ ప్రజలు మాత్రం అభివృద్ధి, సంక్షేమం పక్కనపెడితే అహంకారాన్ని సహించబోమని తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను పట్టించుకోకుండా.. ప్రజలను చిన్నచూపు చేసే నాయకులు మాకొద్దని తిరస్కరించారు. వ్యవస్థలను తప్పుదోవపట్టించి.. రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటే సహించేది లేదంటూ కేసీఆర్‌ను గద్దె దించారు. ప్రస్తుతం ఏపీ ఎన్నికల ఫలితాల్లోనూ అదే పరిస్థితి కనిపించింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రఅభివృద్ధిని పక్కనపెట్టి.. రాజకీయ కక్ష తీర్చుకోవడానికి వ్యవస్థలను ఉపయోగించుకున్నారనేది బహిరంగ రహస్యం. తప్పుడు కేసులతో ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టి వేధింపులకు గురిచేయడం ప్రజలకు నచ్చలేదు. ప్రజాపాలన అందిచమని అధికారం ఇస్తే ప్రజలను, రాష్ట్ర అభివృద్ధి గాలికొదిలేసి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేయడాన్ని ప్రజలు తిరస్కరించారనేది ఎన్నికల ఫలితం స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో తాము కోరుకుంటున్న విధంగా ఏపీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై ఓటర్లు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఫలితాలు స్పష్టం చేశాయి. సంక్షేమ పథకాల పేరుతో వేల కోట్ల రూపాయిలు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసినా ఓట్లు పడకపోవడం వైసీపీ అధినేత జగన్‌ను ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వ



సంక్షేమ పథకాల ద్వారా లబ్ధపొందిన లబ్ధిదారులు ఓట్లు వేస్తారని భావించిన జగన్ ఆశలు నెరవేరలేదు. ఐదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేశామని

జగన్ చెప్పుకున్న గొప్పలను ప్రజలు విశ్వసించ లేదు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. సంక్షేమ పథకాల కోసం లక్షల కోట్ల అప్పులు చేయడం ప్రజలకు నచ్చలేదు. రాజధాని విషయంలో జగన్ నిర్ణయాన్ని ప్రజలు తప్పుపట్టారనేది ఎన్నికల ఫలితాలు తెలియ జేస్తున్నాయి. అలాగే రాజధాని ఉద్యమంలో ముందుకు నడిచిన రైతులను కనీసం పరామర్శించక పోగా వారినందరినీ పెయిడ్ ఆర్టిస్టులుగా చిత్రీకరిచి, కేసులతో జైలుకు పంపిన తీరు కూడా చూసాం. సంక్షేమ పథకాలు అమలు చేసినా.. పేద, మధ్య తరగతి ప్రజల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమచేసినా ఓట్లు ఎందుకు పడలేదనే ప్రశ్నలతో ఇప్పుడు వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. వైసీపీ ఇంతటి ఘోర పరజాయానికి కారణం ఏమిటో ప్రజలకు మాత్రం అర్థం అయ్యింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి దక్కలేదంటే ప్రజలు జగన్ తీరుపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతోంది. వైసీపీ ఓటమికి జగన్ పాలనాతీరు, జగన్ అహంకార పూరిత ప్రవర్తన అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. ముఖ్యంగా ఐదేళ్ల పాలనలో ఏ మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారనేది ఒక ఎత్తయితే.. ప్రభుత్వ ప్రవర్తన ఏ విధంగా ఉందనేది మరో ఎత్తు. వైసీపీ అధినేత జగన్‌తో పాటు ఆయన మంత్రివర్గంలోని సహచరుల ప్రవర్తన ప్రజలకు నచ్చకపోవడంతోనే ఈ విధమైన తీర్పు ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. నాయకుడు అహంకారంతో విర్రవీగితే ఏమౌతుందో ప్రజలు రుచి చూపించారు. ఐదేళ్లు సీఎంగా జగన్మోహన్ రెడ్డి విపరీతమైన అహంకార ధోరణిని ప్రదర్శించడమే ప్రస్తుతం ఆయన ఓటమికి ముఖ్య కారణంగా తెలుస్తోంది. వైసీపీ నాయకుల ప్రవర్తనే వారిని ఓడించిందనే చర్చ జరుగుతోంది. వైసీపీలో గ్రామ స్థాయి నాయకుడు మొదలు రాష్ట్రస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి చెప్పడం మానేసి... ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, జనసేన నేతలను టా÷-గ్గ÷ట్ చేసి ఇబ్బంది పెట్టడాన్ని రాష్ట్రప్రజలు అంగీకరించలేదనేది ఈ ఫలితాలకు తర్కాణం. తాను పదుల సంఖ్యలో నొక్కిన బటన్లు ఓట్లు తెచ్చిపెట్టలేదని ఫలితాల తర్వాత జగన్ బాధపడటం కన్నా.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీకార చర్యలకు పోకుండా అభివృద్ధిపై దృష్టిపెడితే ఇలాంటి ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చేది కాదనే చర్చ రాష్ట్రంలో నడుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అహంకారంతో వ్యవహరించే నాయకులకు ఏపీ ఎన్నికల ఫలితాలు ఓ గుణపాఠంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## బిజెపిని దెబ్బకొట్టిన యూపి

- సీట్లను కొల్లగొట్టిన ఇండియా కూటమి
- కొత్త భాగస్వాముల కోసం చూపు



లక్నో,జూన్5(అక్షరం న్యూస్)

బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈసారి ఆ పార్టీకి చేదు ఫలితాలను మిగిల్చారు. రామాలయ నిర్మాణం కూడా రక్షించలేక పోయింది. యూపిలో ముస్లింలు, యాదవులు, ఎస్సీలు, ఎస్టీలు రిజర్వేషన్ల భయంతో వ్యతిరేకంగా ఓటేశారని అంచనా వేస్తున్నారు. యోగి పాలన భేషుగ్గా ఉన్నా ప్రజలకు కొత్త భయాలు వెన్నాడాయని అంటున్నారు. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లు కోల్పోయింది. యూపీలోని మొత్తం 80 నియోజకవర్గాలకు గానూ బీజేపీ 2014లో 71 స్థానాలను, 2019లో 62 స్థానాలను గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో మాత్రం బీజేపీ 74 స్థానాల్లో పోటీ చేసి 33 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు ఇక్కడ బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీకి రాజకీయంగా లాభం చేకూర్చలేదు. ఆ పార్టీ గొప్పగా చెప్పుకున్న యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ పాలసీ బెడిసికొట్టింది. రాష్ట్రం నుంచే పోటీ చేసినప్పటికీ మోదీ మ్యాజిక్ ఈసారి పని చేయలేదు. అప్నాదల్(సోనేవాల్), ఆర్‌ఎల్‌డీ, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, నిషాద్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని, సామాజిక సమీకరణాలను అనుకూలంగా మార్చుకునేందుకు కమలం పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా అంతగా ఫలించలేదు. ఉత్తరప్రదేశ్‌లో పదేండ్ల తర్వాత మొదటిసారి బీజేపీ దూకుడుకు బ్రేకులు పడ్డాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల పొత్తు ఇండియా కూటమికి సత్ఫలితాలను ఇచ్చింది. 2014లో కేవలం 5 స్థానాలు, 2019లో 5 స్థానాలకే పరిమితమైన సమాజ్‌వాదీ పార్టీ ఈసారి 62 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 37 స్థానాలను కైవసం చేసుకుంది. 2019లో ఒకే ఒక్క స్థానానికి పరిమితమై ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఆరు స్థానాలను గెలుచుకుంది. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్.. స్మృతి ఇరానీని ఓడించారు. ఇకపోతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా బలం ఇండియా కూటమికి లేదు. అయినా రాయి వేదద్దామన్న ఆలోచనతో పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్నీ సీట్లు సాధించినా.. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజారిటీ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు ఎన్డీఏ సిద్ధమవుతుంటే, ఎన్డీఏలోని కీలక భాగస్వామ్య పక్షాలైన జేడీయూ, టీడీపీని తమవైపు తిప్పుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలపై ఇండియా కూటమి పావులు కదుపుతోంది.

## కేవలం 48 ఓట్లతో విజయం

- షిండే వర్గం అభ్యర్థి రికార్డు

ముంబై,జూన్5(అక్షరం న్యూస్)

ఈ ఎన్నికల్లో కొందరు భారీ మెజారిటీతో విజయం సాధిస్తే.. మరికొందరు స్వల్ప మెజారిటీతో గట్టెక్కారు. మహారాష్ట్రలో ఓ అభ్యర్థిని కేవలం 48 ఓట్ల తేడాతో విజయం వరించింది. మహారాష్ట్రలోని ముంబయి నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం నుంచి ఏక్‌నాథ్ శిండే వర్గం శివసేన పార్టీ నుంచి రవీంద్ర దత్తారామ్ వైకర్ పోటీ చేశారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యూబీటీ) నుంచి అన్మోల్ కీర్తికర్ నిలబడ్డారు. వీరి మధ్య ఆద్యంతం గెలుపు ఊగిసలాడింది. చివరకు 48 ఓట్ల తేడాతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన రవీంద్ర దత్తారామ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దత్తారామ్‌కు 4,52,644 ఓట్లు రాగా.. ప్రత్యర్థి అన్మోల్‌కు 4,52,596 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ నోటాకు 15,161 ఓట్లు పడటం గమనార్హం. ఆ తర్వాత కేరళలోని అత్తింగళ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్వొకేట్ అదూర్ ప్రకాశ్ తన సమీప ప్రత్యర్థిపై 684 ఓట్లతో నెగ్గారు.ప్రకాశ్‌కు 3,28,051 ఓట్లు రాగా.. 3,27,367 ఓట్లతో సీపీఎం అభ్యర్థి వీ జాయ్ రెండో స్థానంలో నిలిచారు. ఇక్కడ నోటాకు 9,791 ఓట్లు పోలయ్యాయి. ఒడిశాలోని జయపురంలో బీజేపీ అభ్యర్థి రబీంద్ర నారాయణ్ బెహరా (5,34,239 ఓట్లు).. తన సమీప బిజూ జనతాదళ్ అభ్యర్థి శర్మిష్ఠా సేథి (5,32,652)పై 1,587 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు 6,788 ఓట్లు పడ్డాయి. రాజస్థాన్‌లోని జైపుర్ రూరల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చోప్రా (6,16,262).. బీజేపీ అభ్యర్థి రాజేంద్ర సింగ్ (6,17,877 ఓట్లు) చేతిలో 1,615 ఓట్లతో ఓడిపోయారు. ఇక్కడ కూడా మెజార్టీ కంటే నోటాకే అత్యధికంగా 7,519 ఓట్లు పోలయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ స్థానంలో బీజేపీ అభ్యర్థి భోజ్‌రాజ్ నాగ్ (5,97,624).. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి బీరేశ్ ఠాకుర్ (5,95,740)పై 1,884 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ నోటాకు ఏకంగా 18,669 ఓట్లుపడ్డాయి.

## 8 సీట్ల గెలుపుతో తిరుగులేని నేతగా నిరూపణ

- కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్
- బిజెపి బెదిరింపులు ఇక సాగక పోవచ్చు



హైదరాబాద్,జూన్5అక్షరం న్యూస్)

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సిఎం రేవంత్ రెడ్డికి బూస్ట్ లాంటివే. మూడు స్థానాలు ఉన్న పార్టీని 8కి చేర్చిన ఘనత రేవంత్‌దే. ఇపపుడు పార్టీలోనూ, ప్రబుత్వంలోనూ ఇక రేవంత్ రెడ్డికి తిరుగు లేనట్లే. అలాగే ముమ్ముందు ఆయన తీసుకోబోయే నిర్ణయాలు అతడి స్థాయిని మరింత పెంచగలవు. లోక్‌సబ ఫలితాలను బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయవర్గాలు అంచనాకు వేశాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా 8 సీట్లు సాధించడం గొప్ప విషయంగానే చూడాలి. దీంతో ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా మోడీ దూకుడు రాజకీయాలు ఇక పనిచేయవు. రాష్ట్రాలను ఇక్కట్లకు గురిచేసే చర్యలకు దిగకపోవచ్చు. చెరో ఎనిమిది సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, బీజేపీలు బిఆర్‌ఎస్‌ను ఉనికిలో లేకుండా చేశాయి. ఈ క్రమంలో ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కూడా జంప్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటీగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు.

# టిడిపి రాకతో చిత్రసీమలో హుషారు

**ఇక పడిగాపుల జీవితం తప్పిందన్న భావన**

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో ఏపీలో తెలుగు సినిమాకు పూర్వ వైభవం వస్తుందని అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఇబ్బంది పడింది. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్స్ విషయంలో సమస్యలు ఎదుర్కొంది. ఇక మీదట ఆ ఇబ్బందులు, సమస్యలు ఉండవని చెప్పవచ్చు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత థియేటర్లలో విడుదల కానున్న భారీ పాన్ ఇండియా సినిమా 'కల్కి 2898 ఏడీ'. టీడీపీ రాకతో ఆ సినిమా నిర్మాతకు ఫుల్ ప్రాఫిట్స్ గ్యారంటీ అని చెప్పొచ్చు. సినిమా బడ్జెట్ ఎంతైనా కావచ్చు. టికెట్ రేటు మాత్రం డిసైడ్ చేసేది ఏపీలో జగన్ ప్రభుత్వమే. ఆ టికెట్ రేట్లు పెంచుకోవడానికి అమరావతిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముందు

పడిగాపులు కాశారు స్టార్ హీరోలు, నిర్మాతలు. తెలుగు సినిమా ఇండస్ట్రీలోని అగ్ర నిర్మాతల్లో కొందరు ముందు నుంచి తెలుగు దేశం పార్టీకి వీర విధేయులు. వాళ్ళ సినిమాలు వచ్చినప్పుడు జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించిందని ఇన్ సైడ్ వర్గాల టాక్. అటువంటి నిర్మాతల్లో వైజయంతీ మూవీస్ అధినేత సి. అశ్వనీదత్ ఒకరు. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సుమారు ఐదు వందల కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' విడుదల ముందు మరో ఆలోచన లేకుండా నారా చంద్రబాబు నాయుడుకు, తెలుగు దేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఒకవేళ వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే? ఆ ఆలోచన 'కల్కి' మూవీ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ హక్కులు కొన్న, కొనుగోలు చేయాలని అనుకుంటున్న కొంత మందిలో భయాన్ని కలిగించింది. ఏపీలో 'కల్కి 2898 ఏడీ' బెనిఫిట్ షోలు పడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. అంతే కాదు... టికెట్ రేట్లు సైతం పెంచుకోవడానికి అనుమతులు రావడం పెద్ద కష్టం ఏమీ కాదు. ఒక్క 'కల్కి' సినిమాకు మాత్రమే కాదు... ఏపీలో ఇతరత్రా సినిమాలకు సైతం కొత్త ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందుతాయి. ముందు నుంచి సినిమా ఇండస్ట్రీకి తెలుగు దేశం పార్టీ సన్నిహితంగా మెలిగింది. ఆ పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు హీరో కావడం, ఆయన వారసులు అటు పార్టీలో ఇటు సినిమా ఇండస్ట్రీలో ఉండటం మాత్రమే కాదు... చిత్రసీమ కష్టసుఖాలు తెలిసిన కొందరు తెలుగు దేశంలో ఉండటం కూడా ఆది నుంచి సత్సంబంధాలు కొనసాగేలా ఉండటానికి కారణం అయ్యింది.

# చేజారిన దేవదాసు పార్వతి పాత్ర

**ఆనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న షావుకారు జానకి**



హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

అనుకోకుండా వచ్చిన అవకాశం...అనుకోకుండానే చేజారింది. షావుకారు జానకి విషయంలో దేవదాసు చిత్రం సమయంలో జరిగింది. నిజానికి తొలుత షావుకారు జానకిని పార్వతి పాత్రకు ఎంపిక చేశారు ఏమయ్యిందో కానీ తరవాత సావిత్రిని ఎంపిక చేశారు. మొత్తానికి చిత్ర పరిశ్రమలో ఎవరి అదృష్టం ఎలా, ఎప్పుడు తలుపు తడుతుందో ఎవరూ చెప్పలేరు. ఒక్క సినిమా చాలు నటుల జీవితాలు మారిపోవడానికి. 'షావుకారు' చిత్రాన్నే తన ఇంటి పేరుగా మార్చుకుని ఎన్నో అద్భుతమైన పాత్రల్లో మెప్పించారు జానకి. ఇక అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'దేవదాసు' గురించి చెప్పడానికి పదాలు సరిపోవు. దేవదాసుగా అక్కినేని, పార్వతిగా సావిత్రి ఆ పాత్రల్లో జీవించేశారు. అయితే, ఈ పాత్రకు తొలుత అనుకున్నది షావుకారు జానకినేనట. ఓ సందర్భంలో దీని గురించి జానకి పంచుకున్నారు. 'దేవదాసు' ప్రారంభంచనున్న కాలంలో ఒకనాడు నిర్మాత డి.ఎల్.నారాయణ, రచయిత సముద్రాల మా ఇంటికి వచ్చారు. విషయం వివరించి, నన్ను పార్వతి పాత్ర ధరించమన్నారు. నాగేశ్వరరావు దేవదాసుగా నటిస్తారని, తక్కిన పాత్రలను ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. నేను చాలా సంతోషించాను. నాకు గొప్పపాత్ర లభించిందని తెగ సంబరపడి పోయాను. అందుకు వారికి ధన్యవాదాలు కూడా తెలిపాను. 'ఓ దేవదా..' పాట రికార్డయితే, ఆ పాటను టేప్ రికార్డులో పంపారు. నేను వింటూ రోజూ సాధన చేయటం మొదలు పెట్టా. షూటింగ్ తేదీలను కూడా ఖరారు చేశారు. ఒకరోజు ఒకాయన మా ఇంటికి వచ్చి 'ఆ సినిమాకి నేను ÷నాన్స్ చేస్తున్నా. 'దేవదాసు'లో పార్వతి మీరు కాదు. ఇంకొక నటి చేస్తున్నారు' అని చెప్పి టేప్ రికార్డరు పట్టుకుపోయారు. నేను చాలా కుంగిపోయాను. ఆ తర్వాత ఆ పాత్రను సావిత్రి చేస్తున్నట్లు విన్నాను. అయితే, సినిమా చూశాక, ఒక గొప్ప నటి పార్వతి పాత్రలో అద్భుతంగా రాణించిందని సావిత్రిని మనసారా కౌగిలించుకొని, అభినందిచాను' అంటూ పార్వతి పాత్రను తాను చేయకపోవడం వెనుక కారణాన్ని చెప్పుకొచ్చారు.

# బెంగాల్ రాజకీయాల్లో నటి రచన మోత

**టిఎంసి ఎంపిగా అఖండ విజయం**



హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

తెలుగులో పలు సినిమాల్లో నటించి మెప్పించిన బెంగాలీ నటి రచన బెనర్జీ అక్కడి రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. తొలి ప్రయత్నంలోనే మరో నటి బీజేపీ అభ్యర్థి లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీ తేడాతో విజయం సాధించి వార్తల్లో నిలిచింది. బెంగాలీలో సుమారు 200 వరకు చిత్రాల్లో నటించిన రచన ఓడియాలోనూ ఎక్కువ చిత్రాలు చేసి మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలోనూ నటించింది. గతంలోనూ తెలుగు సినిమాల్లో నటించిన నవనీత్ రానా మహారాష్ట్ర అమరావతి నుంచి ఎంపీగా గెలిచిన విషయం అందరికి తెలిసిందే. తెలుగులో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో జేడీ చక్రవర్తి హీరోగా వచ్చిన నేను ప్రేమిస్తున్నాను అనే చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రచనా బెనర్జీ ఇక్కడ డజన్‌కు పైగానే చిత్రాలు చేసింది. వీటిలో చిరంజీవితో బావగారు బాగున్నారా,

బాలకృష్ణతో సుల్తాన్ వంటి సినిమాలతో పాటు కన్యాదానం, పిల్ల నచ్చింది, ఎస్పీ కృష్ణారెడ్డి అభిషేకం చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో చివరగా 2002లో వచ్చిన లాహిరి లాహిరిలో సినిమాలో సుమన్ సరసన నటించిన రచన ఆ తర్వాత తెలుగులో కనిపించ లేదు. తన రాష్ట్రంలో సినిమాలు, టీవీ షోలతో బీజీ అయింది. దీదీ నెం1 అనే టెలివిజన్ షోతో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతమైన పేరు తెచ్చుకున్న రచన రెండు మూడు నెలల క్రితమే సీఎం మమతా బెనర్జీ సమక్షంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరి సంచలనం సృష్టించింది. ఆ వెంటనే వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో హూగ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచింది. ఈ క్రమంలో తన ప్రత్యర్థి బీజేపీ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం విశేషం.

# కల్కి ట్రైలర్ 10న విడుదల

**ఆసక్తి పెంచుతున్న మూవీ ప్రమోషన్స్**




హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్‌లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో దీన్ని నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నారని సమాచారం. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# బాబు, పవన్‌లకు జూనియర్ విషెస్

**శుభాకాంలు తెలిపిన సినీ ప్రముఖులు**



హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణ విజయాన్ని సొంతం చేసుకున్న కూటమికి చిత్ర పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌లను అభినందిస్తూ సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించినందుకు ప్రియమైన చంద్రబాబు మావయ్యకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నా. అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారాలోకేశ్‌కు, మూడోసారి ఘన విజయం సాధించిన బాలకృష్ణ బాబాయ్‌కి, ఎంపీలుగా గెలిచిన శ్రీ భరత్, పురందేశ్వరి అత్తకు శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన పవన్ కల్యాణ్‌గారికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ కృషి, పట్టుదల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుని కచ్చితంగా మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నా. వరుసగా మూడోసారి హిందూపురం శాసనసభ్యుడుగా అఖండ విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ బాబాయ్‌కు శుభాకాంక్షలు. భారీ మెజారిటీతో గెలుపొందిన నారాలోకేష్, శ్రీ భరత్, పురందేశ్వరి అత్త గారికి నా శుభాకాంక్షలు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ గారికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించినందుకు నా శుభాకాంక్షలను నందమూరి కల్యాణ్‌రామ్‌తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీయే కూటమికి, ఆంధ్రప్రదేశ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు. ఆ దేవుడి ఆశీస్సులు మీపై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు నాగార్జున వెల్లడించారు. దార్శనికుడు చంద్రబాబుకు శుభాకాంక్షలు. అద్భుతమైన విజయం సాధించారని రామ్‌చరణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి సభ్యులందరికీ విజయాభినందనలు. చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కల్యాణ్‌లకు ప్రత్యేక అభినందనలు అని పరుచూరి గోపాలకృష్ణ తెలిపారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో దిగిన ఫొటోను గాయని స్మిత షేర్ చేసి విషెస్ చెప్పారు.

# కాంతారాలో మెప్పించిన సప్తమి గౌడ

**వాక్సిన్ వార్‌లో కీలక భూమిక**



హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక పల్లెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ.

'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబందించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాత్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు. ఈ సంవత్సరం ఆమె సినిమా 'యువ' కూడా విడుదలైంది. మార్చి 29న విడుదలైన ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. 'కేజీఎఫ్' , 'సలార్' లాంటి సినిమాలు నిర్మాణం చేసిన హోంబలే ఫిలిమ్స్ ఈ సినిమాకి నిర్మాతలు కావటం విశేషం. ఈ సినిమాకి విమర్శకుల దగ్గరనుండి మంచి ప్రశంశలు వచ్చాయి. ఇది ఒక యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. సప్తమి గౌడ సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో చాలా చురుకుగా ఉంటూ ఉంటుంది. ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను తీసుకుంటూ అభిమానులకి వాటిని షేర్ చేస్తూ ఉంటుంది. ఈమధ్యనే బెంగుళూరులో వర్షం పడుతుంటే అటు ఇటు తిరుగుతున్నాను అంటూ కొన్ని ఫోటోలు షేర్ చేసింది సప్తమి గౌడ.

# బోణీ ఘనంగా...చిత్తుగా ఓడిన ఐర్లాండ్



- రాణించిన బుమ్రా, హార్దిక్, అర్ష్‌దీప్
- రోహిత్, పంత్ మెరుపులతో భారత్ శుభారంభం
- చిత్తుగా ఓడిన ఐర్లాండ్

**బోణీ ఘనంగా కోట్లాది భారత అభిమానుల ఆశలను మోస్తూ అమెరికా చేరిన భారత క్రికెట్ జట్టు.. తొలి మ్యాచ్‌లో ఘన విజయంతో టీ20 ప్రపంచకప్‌లో బోణీ కొట్టింది. బుధవారం నసావు అంతర్జాతీయ స్టేడియం (న్యూయార్క్) వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది.**

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

పొట్టి ప్రపంచకప్ టైటిల్ వేటను భారత క్రికెట్ జట్టు ఘనంగా ఆరంభించింది. బుధవారం న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంతితో బౌలర్లు సమిష్టిగా రాణించగా బ్యాట్‌తో సారథి రోహిత్ శర్మ, ఏడాదిన్నర తర్వాత తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రిషభ్ పంత్ మెరుపులు మెరిపించడంతో టీమ్‌ఇండియా బోణీ కొట్టింది. హార్దిక్ పాండ్యా, బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, సిరాజ్ పేస్ ధాటికి ఐర్లాండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఈ మ్యాచ్‌లో భారత సీమర్లే 9 వికెట్లు పడగొట్టడం విశేషం.

న్యూయార్క్: కోట్లాది భారత అభిమానుల ఆశలను మోస్తూ అమెరికా చేరిన భారత క్రికెట్ జట్టు.. తొలి మ్యాచ్‌లో ఘన విజయంతో టీ20 ప్రపంచకప్‌లో బోణీ కొట్టింది. బుధవారం నసావు అంతర్జాతీయ స్టేడియం (న్యూయార్క్) వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. బంతితో హార్దిక్ (3/27), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' బుమ్రా (2/6), సిరాజ్ (2/35) బంతితో విజృంభించడంతో మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్.. 16 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌట్ అయింది. డెలాని (14 బంతుల్లో 26, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒక్కడే ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనను భారత్.. 12.2 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (37 బంతుల్లో 52, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) రిటైర్డ్ హర్ట్ అయినా రిషభ్ పంత్ (26 బంతుల్లో 36 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులతో భారత్ శుభారంభం చేసింది.

### పేస్ ధాటికి కుదేలు:

మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్.. భారత పేసర్ల ధాటికి కుదేలైంది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ వికెట్ల పతనానికి శ్రీకారం చుడితే హార్దిక్, బుమ్రా రాకతో ఐర్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్ చేతులెత్తేసింది. 3వ ఓవర్లో అర్ష్‌దీప్.. ఐర్లాండ్ సారథి పాల్ స్టిర్లింగ్ (2), బల్బిర్నీ (5)ని ఔట్ చేశాడు. హార్దిక్ తన తొలి ఓవర్లోనే టక్కర్ (10)ను క్లీన్‌బౌల్డ్ చేయగా 8వ ఓవర్లో బుమ్రా.. టెక్టర్ (4) ఆట కట్టించాడు. 9వ ఓవర్లో హార్దిక్.. కంఫర్ (12)ను పెవిలియన్‌కు పంపగా ఆ మరుసటి ఓవర్ వేసిన సిరాజ్.. డాక్‌రెల్ (3)ను ఔట్ చేశాడు. 12 ఓవర్లు ముగిసేసరికి 52 పరుగులకే 8 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ 60 అయినా చేస్తుందా? అనిపించినా అర్ష్‌దీప్ 16వ ఓవర్లో డెలాని.. 4, 6, 4తో 96 పరుగులకు ఆలౌట్ అయింది.

### హిట్‌మ్యాన్, పంత్ ధనాధన్:

స్వల్ప లక్ష్య ఛేదనలో భారత్ మూడో ఓవర్లోనే విరాట్ కోహ్లీ (1) వికెట్ కోల్పోయింది. రోహిత్‌తో ఓపెనింగ్ జోడీగా వచ్చిన కోహ్లీ.. అడైర్ 3వ ఓవర్లో వేసిన షార్ట్ లెంగ్త్ డెలివరీని ఆడబోయి బ్యాట్ ఎడ్జ్‌కు తాకడంతో థర్డ్‌మ్యాన్ వద్ద బెంజిమెన్ వైట్‌కు క్యాచ్ ఇచ్చాడు. కానీ మరో ఎండ్‌లో బౌండరీతో ఛేదన మొదలుపెట్టిన హిట్‌మ్యాన్.. క్రీజులో కుదురుకున్నాక బ్యాట్‌కు పనిచెప్పాడు. 2022లో రోడ్డు ప్రమాదం నుంచి బయటపడ్డాక 528 రోజుల అనంతరం మొదటి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన పంత్‌తో కలిసి భారత్‌ను విజయం దిశగా నడిపించాడు. జోషువా లిటిల్ 9వ ఓవర్లో 2 భారీ సిక్సర్లు బాదిన రోహిత్.. అడైర్ 10వ ఓవర్లో ఫోర్ కొట్టి 36 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. కానీ ఆ తర్వాత జోషువా వేసిన బంతిని పుల్ చేయబోగా అది భుజానికి తాకడంతో అతడు రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అప్పటికే భారత విజయం ఖరారు కాగా సూర్యకుమార్ (2) నిష్క్రమించినా మెక్‌కార్తి 13వ ఓవర్లో రివర్స్ స్కూప్ సిక్సర్‌తో పంత్ లాంఛనాన్ని పూర్తిచేశాడు.

రోహిత్ శర్మకు ఇది 9వ టీ20 ప్రపంచకప్. 2007 నుంచి ప్రస్తుత టోర్నీ దాకా అన్ని ఎడిషన్లలోనూ ఆడిన తొలి క్రికెటర్‌గా హిట్‌మ్యాన్ రికార్డులకెక్కాడు. జూన్ 8న శ్రీలంకతో జరిగే మ్యాచ్ ద్వారా బంగ్లాదేశ్ ఆటగాడు షకిబ్ అల్ హసన్.. రోహిత్ సరసన చేరుతాడు.

టీ20లలో 4వేల పరుగులు మార్కు అందుకున్న మూడో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. కోహ్లీ, బాబర్ అతడి కంటే ముందున్నారు. అత్యంత వేగంగా (2,860 బంతుల్లో) ఈ ఫీట్‌ను నమోదుచేసిన తొలి బ్యాటర్ రోహిత్.

అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్ శర్మ 600 సిక్సర్లు పూర్తిచేశాడు. మూడు ఫార్మాట్ల (499 ఇన్నింగ్స్)లో కలిపి ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్ అతడే. క్రిస్ గేల్ (551 ఇన్నింగ్స్‌లలో 553) రెండో స్థానంలో ఉన్నాడు.

సంక్షిప్త స్కోర్లు:

ఐర్లాండ్: 16 ఓవర్లలో 96 ఆలౌట్ (డెలాని 26, లిటిల్ 14, హార్దిక్ 3/27, బుమ్రా 2/6).

భారత్: 12.2 ఓవర్లలో 97/2 (రోహిత్ 52, పంత్ 36 నాటౌట్, వైట్ 1/6, అడైర్ 1/27)

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ!

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్ 2024 ప్రారంభానికి ముందే టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ప్రముఖ సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్ ఎక్స్(ట్విటర్) వేదికగా అత్యధిక ఫోలోవర్లు కలిగిన రెండో స్పోర్ట్స్ అథ్లెట్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఫుట్‌బాల్ స్టార్ నేయ్‌మార్ జూనియర్‌ను విరాట్ కోహ్లీ అధిగమించాడు. ప్రస్తుతం విరాట్ కోహ్లీకి ఎక్స్ వేదికగా 63.5 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నేయ్‌మర్ జూనియర్‌ను 63.4 మిలియన్ల యూజర్లు ఫాలో అవుతున్నారు. ఇద్దరి ఫాలోవర్ల విషయంలో హోరా హోరీ పోరు కొనసాగుతోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో విరాట్ కోహ్లీ 269 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. నేయ్‌మర్‌ను 221 మిలియన్ల యూజర్లే అనుసరిస్తున్నారు. సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన స్పోర్ట్స్ అథ్లెట్‌గా క్రిస్టియానో రోనాల్డో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో రోనాల్డోను 630 మిలియన్ల యూజర్లు, ఎక్స్‌వేదికగా 111 మిలియన్ల మంది ఫాలో అవుతున్నారు. ఐపీఎల్ 2024 సీజన్ అనంతరం కుటుంబంతో గడిపిన విరాట్ కోహ్లీ.. టీ20 ప్రపంచకప్ 2024తో మళ్లీ బ్యాట్ పట్టనున్నాడు. ఐర్లాండ్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్‌తో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. టీ20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న అమెరికాకు ఆలస్యంగా వచ్చిన కోహ్లీ.. బంగ్లాదేశ్‌తో వామప్ మ్యాచ్ ఆడలేదు. ఎలాంటి మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండానే కోహ్లీ ప్రపంచకప్ బరిలోకి దిగుతున్నాడు. గ్రూప్-ఏలో ఉన్న టీమిండియా ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ నేడు(బుధవారం) ఆడనుండగా.. పాకిస్థాన్‌తో ఆదివారం, అమెరికాతో జూన్ 12, కెనడాతో జూన్ 15న తదుపరి మ్యాచ్‌ల్లో తలపడనుంది. లీగ్ స్టేజీల్లో నాలుగు గ్రూప్‌ల్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధించనున్నాయి. సూపర్-8లో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్లో తలపడున్నాయి. జూన్ 29న వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్ టౌన్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.



# ప్రతీకారంతో భారత్ రగిలిపోతుంది

## మేం కూడా సిద్ధంగా ఉన్నాం: ట్రావిస్ హెడ్

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

టీ20 ప్రపంచకప్-2024 ఫైనల్‌లో భారత్-ఆస్ట్రేలియా తలపడితే ఆసక్తికరంగా ఉంటుందని విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ అన్నాడు. తమతో తుదిపోరు జరగాలని భారత అభిమానులు సైతం కోరుకుంటారని ఈ ఆసీస్ ఎడమచేతి వాటం బ్యాటర్ తెలిపాడు. గతేడాది జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ ఓటమికీ ప్రతీకారం తీర్చుకోవాలని టీమిండియా భావిస్తుంటుందని హెడ్ పేర్కొన్నాడు. 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. టోర్నీ ఆద్యంతం సత్తాచాటిన రోహిత్ సేన తుదిమెట్టుపై బోల్తా పడి ట్రోఫీలను చేజార్చుకుంది. ఈ రెండు తుదిపోరుల్లోనూ ట్రావిస్ హెడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. సెంచరీలతో కదంతొక్కి టీమిండియా ఓటమికి కారణమయ్యాడు. గత పొరపాట్లను సరిదిద్దుకొని భారత్ మరో మహా సమరానికి సిద్ధమైంది. టీ20 వరల్డ్ కప్ వేట కోసం బయలుదేరింది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ ఇవాళ ఐర్లాండ్‌తో తలపడనుంది. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా ఉంది. సూపర్-8 దశకు ఇరు జట్లు అర్హత సాధించడం సులువే. కానీ ఫైనల్స్‌కు చేరుకోవాలంటే టఫ్ ఫైట్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే భారత్-ఆసీస్ మధ్య టైటిల్ పోరు జరిగితే ప్రేక్షకులు థ్రిల్లింగ్ ఫీల్ అవుతారని హెడ్ అన్నాడు. "టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్-ఆస్ట్రేలియా తలపడితే ఎంతో బాగుంటుంది. గత రెండు ఐసీసీ ఫైనల్స్‌ను దృష్టిలో పెట్టుకొని, అదే జట్లు మరోసారి టైటిల్ పోరులో పోటీపడాలని ఇండియాలో ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. మాపై ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ తప్పక ఎదురుచూస్తుంటుంది. ఫైనల్స్‌కు ఇరు జట్లు వస్తే మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. తుదిపోరులో మేం రావాలని, అలాగే భారత్ కూడా రావాలని కోరుకుందాం. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూద్దాం' "ప్రస్తుతం భారత్ మంచి స్థితిలో ఉంది. టాప్-4లో టీమిండియా ఉండే ఛాన్స్‌లు అధికంగా ఉన్నాయి. అయితే ఎటాకింగ్ గేమ్ ఆడటం ఆ జట్టుకు ఎంతో కీలకం. రోహిశర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రాతో జట్టు బలంగా ఉంది. ఐపీఎల్‌లో బుమ్రా అద్భుతంగా రాణించాడు" అని ట్రావిస్ హెడ్ అన్నాడు.



# టీ20 వరల్డ్ కప్ మ్యాచ్లను ఫ్రీగా చూసేయండి




హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

2024 టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈరోజు రాత్రి 8:00 గంటలకు న్యూయార్క్‌లో ఐర్లాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా తన భవితవ్యాన్ని నిర్ణయించనుంది. ఐర్లాండ్ చిన్న జట్టు అయినప్పటికీ సంచలనాలకు పర్యాయపదంగా ఉంటుంది. ఎలాంటి నిర్లక్ష్యం చేసినా టీమిండియా భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఇరు జట్ల బలాబలాలను పరిగణనలోకి తీసుకుంటే భారత జట్టు హాట్ ఫేవరెట్ గా బరిలోకి దిగుతుంది. అయితే., భారత్ అమెరికాలోని ప్రత్యామ్నాయ పిచ్‌లపై ఆడాల్సి వచ్చింది. ఈ విషయాన్ని భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ప్రీ మ్యాచ్ మీడియా సమావేశంలో చెప్పాడు. ఈ మైదానాల్లో 140 పరుగులే గొప్ప లక్ష్యమని వివరించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ లతో టీమిండియా బ్యాటింగ్ విభాగం కాస్త బలంగానే కనపడుతోంది. అంతేకాదు గత రెండు నెలలుగా ఆడి ఐపీఎల్ లో అందరూ మంచి ఫామ్ లో ఉన్నారు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా మరోవైపు పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్‌లతో బౌలింగ్ విభాగం కూడా బాగా బలంగానే కనపడుతోంది. ఇకపోతే 2024 ప్రపంచ కప్ మ్యాచ్‌లు భారతదేశంలోని అధికారిక స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో ప్రసారం చేయబడతాయి. స్టార్ స్పోర్ట్స్ 1 మాత్రమే కాకుండా, ఇతర భాషా ఛానెల్ లలో కూడా ఇది ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. తెలుగు, కన్నడ, మలయాళం, తమిళం, భోజ్‌పురి, హిందీలో ప్రత్యక్ష వ్యాఖ్యానం ఉంటుంది. స్టార్ గ్రూప్ యొక్క డిస్నీ హాట్‌స్టార్ యాప్ లో వీటిని ఉచితంగా చూడొచ్చు. డిస్నీ హాట్‌స్టార్ లో భారత్ లో వరల్డ్ కప్ మ్యాచ్ లను ఉచితంగా వీక్షించవచ్చు. ఇక మరోవైపు దూరదర్శన్ టీమిండియా వరల్డ్ కప్ మ్యాచ్‌లను ఉచితంగా ప్రసారం చేస్తుంది.

# రవీంద్ర జడేజా మంచి ఫినిషర్ కాదు

## జడేజా పై ఆకాశ్ చోప్రా తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)



టీమిండియా జట్టులో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా ఫినిషర్ కాదని, దానిని టీమ్ మేనేజ్మెంట్ అంగీకరించడం లేదని భారత మాజీ బ్యాటర్, ప్రఖ్యాత వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా బుధవారం తెలిపారు. న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు ఆందోళనల గురించి మాట్లాడుతూ, ఆకాష్ చోప్రా రవీంద్ర జడేజాను ఫినిషర్ పాత్రకు పరిగణించాలనే ఆలోచనను ఆలోచింప చేసేలా చేసాడు. టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా జూన్ 6, బుధవారం ఐర్లాండ్‌తో జరిగే %బ%20 ప్రపంచ కప్ 2024 మ్యాచ్ ముందు ఇలా కీలక వ్యాఖ్యలు చేసాడు. న్యూయార్క్ లోని నాసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ కు ముందు భారత క్రికెట్ జట్టు ఆందోళనల గురించి మాట్లాడుతూ., ఆకాష్ చోప్రా రవీంద్ర జడేజాను ఫినిషర్ పాత్రకు పరిగణించాలనే ఆలోచనను విస్మరించాడు. ఇక జియో సినిమా కార్యక్రంలో భాగంగా.. రవీంద్ర జడేజా మంచి ఫినిషర్ కాదు. కానీ అతని అవసరం గ్రహించమని ఆయన పేర్కొన్నాడు. కానీ., అతను మంచి ఫామ్ లో లేదని.., అతను మంచి ఫినిషర్ కాదని., ఆ సమస్య అనే వాస్తవాన్ని కూడా మేము అంగీకరించలేదని ఆకాష్ చోప్రా అన్నారు.ఇక శివమ్ దూబే బ్యాటింగ్ ఫామ్‌పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) కోసం కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌ల నేపథ్యంలో హార్డ్ హిటింగ్ బ్యాటర్ జట్టులో ఎంపికయ్యాడు. అయితే, జట్టులో ఎంపికైన వెంటనే అతని ప్రదర్శన తగ్గింది. జూన్ 1న న్యూయార్క్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారతదేశం యొక్క ఏకైక వార్మప్ గేమ్‌లో అతను 16 బంతుల్లో 14 పరుగులకే అవుట్ అయ్యాడు. టీ 20 ప్రపంచ కప్ 2024లో టీమిండియా ఫీల్డింగ్ కూడా సమస్యాత్మకంగా ఉంటుందని చోప్రా అంచనా వేస్తున్నాడు.

# దూబెను కపిల్ దేవ్‌తో పోల్చిన స్టీఫెన్ ఫ్లెమింగ్

హైదరాబాద్,జూన్5 అక్షరం న్యూస్)

టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబెను చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కొనియాడాడు. దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్ దేవ్‌తో దూబెను పోల్చాడు. బౌలింగ్ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి దూబె ఎంతో అంకితం భావంతో ఉంటాడని ఫ్లెమింగ్ అన్నాడు. ఐపీఎల్‌లో దూబె సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సీజన్‌లో దూబె కేవలం ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. కానీ ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో దూబె బంతితో ఆకట్టుకున్నాడు. మూడు ఓవర్లు వేసిన అతడు 13 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. స్పిన్నర్లపై సిక్సర్లతో విరుచుకుపడే ఈ లెఫ్ట్ హ్యాండర్‌ను సెలక్టర్లు టీ20 వరల్డ్ కప్‌కు సెలక్ట్ చేసిన విషయం తెలిసిందే. "దూబె బౌలింగ్ గురించి చెప్పాలంటే అతడు కపిల్ దేవ్ లాంటి వ్యక్తి. అతను ఎంతో శ్రమిస్తున్నాడు. ఐపీఎల్‌లో కష్టపడ్డాడు. అయితే మా జట్టులో ఎంతో మంది ఆల్‌రౌండర్లు ఉన్నారు. దాంతోపాటు ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన అమల్లో ఉంది. దీంతో అతను బౌలింగ్ చేయలేకపోయాడు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ ఆల్‌రౌండర్లకు, బ్యాటింగ్‌తో సత్తా చాటుతూ పార్ట్ టైమ్ బౌలింగ్ చేసే ప్లేయర్లపై ప్రభావం చూపించింది" "దూబె బౌలింగ్ కోసం శ్రమిస్తూ భారాన్ని పెంచుకుంటున్నాడు. సరైన పరిస్థితుల్లో అతను కాస్త ఇబ్బంది పడే అవకాశాలు ఉంటాయి. అయితే స్లో కండిషన్స్‌లో అతని వేగం వైవిధ్యం, కట్టర్స్ కీలక పాత్ర పోషిస్తాయి. జట్టులో అతని బాధ్యతలను పూర్తి చేయగలడు" అని ఫ్లెమింగ్ అన్నాడు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ సిరీస్‌లో సత్తాచాటిన దూబె సెలక్టర్లను ఆకర్షించాడు. ఐపీఎల్-2024 మొదటి అర్ధభాగంలోనూ బ్యాటుతో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రదర్శనతో దూబె టీ20 వరల్డ్ కప్‌కు భారత జట్టులో ఎంపికయ్యాడు. అయితే టీమిండియాను ప్రకటించిన తర్వాత దూబె ఫామ్ కోల్పోవడం గమనార్హం. ఐపీఎల్ సెకండాఫ్‌లో రెండు సార్లు డకౌటయ్యాడు. 7, 18, 21 పరుగులతో నిరాశపరిచాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. 14 పరుగులే చేశాడు.

## ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**-స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్**



**పెద్దపెల్లి, ప్రతినిధి జూన్ -05 అక్షరం న్యూస్:** జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలోని సాయి వంశీ, ఆర్కే హాస్పిటల్స్ నందు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ఎండి. ప్రవీణ్ కుమార్, హెూం గార్డు ఎండి. అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్క పౌరుడు విధిగా మొక్కలు నాటాలి

**- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ జూన్ 05 అక్షరం న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని కిషన్ బాగ్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు అందుకోసం ప్రతిపౌరుడు తమ యొక్క పుట్టినరోజు కానీ మరి ఇతరత్రా సందర్భాల్లో మొక్కలను వారి గుర్తుగా నాటలన్నారు అనంతరం మున్సిపల్ సిబ్బందిచే మొక్కలు నాటే ప్రతిజ్ఞ చేయించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు సురేందర్ రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు వునుకొండ మధు తదితరులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## బాబ్లీ ప్రాజెక్టు కేసులో విచారణకు హాజరైన ఎమ్మెల్యే

**- ఏళ్ల తరబడి సాగుతున్న బాబ్లీ కేసు విచారణ..**



**పెద్దపల్లి టౌన్ జూన్ 5 అక్షరం న్యూస్ :** బుధవారం మహారాష్ట్రలోని "బిలోలి సేషన్" కోర్టులో "బాబ్లీ కేసు" విషయంపై విచారణకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే హాజరయ్యారు .ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ=మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్టు నిర్మించి నీళ్ళు రాకుండా చేయడంతో 2010 సంవత్సరంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ ఎమ్మెల్యే లము అందరం భారీ ఆందోళనలకు దిగడం జరిగింది అని బాబ్లీ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే వరకు కదలకుండా మేమందరం ఉండడంతో మహారాష్ట్ర పోలీసులు అప్పటి టీడీపీ నాయకులపై లాఠీ ఛార్జి చేసి చంద్రబాబు తో సహా మా పై కేసులు నమోదు చేశారన్నారు. ఆ కేసుల విచారాలలో భాగంగా ఏళ్ల తరబడి మా వాదనలు వినిపించడం జరుగుతుంది అని అన్నారు. ఇలాంటి కేసులు తమపై ఎన్ని మోపిన ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నందిపేట భాస్కర్.**



**నాగర్ కర్నూల్/తెలకపల్లి / జూన్ 5 (అక్షరం న్యూస్):** ఈనెల 10 న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు - సవాలు అనే అంశంపై హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యాకాస జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాష్ట్ర సదస్సు కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, ముఖ్య హద్దులుగా సదస్క హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యాకాస నాయకులు రామకృష్ణ ,సిఐటియు నాయకులు బండారు హుస్సేన్, హమాలి సంఘం నాయకులు వెంకటయ్య, రాముడు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ 13వ వార్షికోత్సవం

**- పోస్టల్ ఆవిష్కరణ**



**మెదక్ బ్యూరో, నర్సాపూర్, జూన్ 05(అక్షరం న్యూస్):** నర్సాపూర్ పట్టణం లో గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 13 వ వార్షికోత్సవ సందర్భంగా వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారులి గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గౌడ పెద్దలు బిక్షపతి గౌడ్ సత్యం గౌడ్ రామచందర్ గౌడ్ విజయ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ గౌడ్ గోపి గౌడ్ రామస్వామి గౌడ్ నాగేందర్ గౌడ్, బాను గౌడ్ కృష్ణ గౌడ్ స్వామి గౌడ్ వెంకట్ స్వామి గౌడ్ సత్యనారాయణ గౌడ్ అర్జున్ గౌడ్ గౌడ సంఘం నాయకులు గౌడ కులం పెద్దలు యువకులు పాల్గొన్నారు..

# మల్లన్న నీ చల్లని చూపుతో గెలిచిన వంశన్న





**ఓదెల/ పెద్దపల్లి జూన్ 05 (అక్షరం న్యూస్) :** పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకా మనవడు గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవాలని స్వామి కి మొక్కు కోవడం జరిగిందని నాయకులు ఐలయ్య యాదవ్ అన్నారు స్వామివారి చల్లని చూపుతో వంశీకృష్ణ ఎంపీగా 1,31 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన తరుణంలో ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు సీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓదెల మల్లన్న ఆలయంలో వంశీ గెలవాలని ముడుపు కట్టి ముక్కుకోవడం జరిగిందని నిన్న భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు సమర్పించడం జరిగిందని తెలిపారు

వంశీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ...వారు గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు , నాయకులకు కాంగ్రెసుకు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు , ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గార్ల నాయకత్వంలో ఈ ప్రాంతని అభివృద్ధి చేసుకుందామని అన్నారు ఉద్యమకారుల సంక్షేమానికి వంశీ కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు ఓదెల మల్లన్న గుడిని ప్రజా ప్రభుత్వంలో పెద్దల సహకారంతో అభివృద్ధి చేసుకుందామని అన్నారుఈ కార్యక్రమంలో పలకల కరుణాకర్ రెడ్డి , అనుకూరి పురుషోత్తం రెడ్డి , రాములు , తాత ఐలయ్య , గడ్డం బన్నీ , మొగిలి సంపతి , మొగిలి కొమరయ్య , మద్దూరి రాజు , చంద్రయ్య , అగ్రహారం సంపతి , శ్రీనివాస్ , గుంటి వినయ్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సంప్రదించండి

**- పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి. సుదర్శన్**

**పెద్దపల్లి, జూన్ -05:** జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఏదైనా అంతరాయం ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్లో సంప్రదించాలని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు తమకు ఏ విధమైన విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత సెక్షన్ అధికారికి, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత అసిస్టెంట్ అకౌంట్ అధికారికి ఫోన్ ద్వారా తెలియజేస్తే వారి సమస్యలు పరిష్కరించ బడతాయని అన్నారు. ప్రతి నెలా వినియోగదారులకు అందించే కరెంట్ బిల్లులలో సెక్షన్ అధికారి, అసిస్టెంట్ అకౌంట్ అధికారి ఫోన్ నెంబర్లు ముందు భాగాన క్రింద ప్రింట్ చేసి ఉంటాయని, వినియోగదారులు గమనించి వారి సమస్యలకు ఫోన్లో సంప్రదించాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే పై అధికారులైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ కు తెలిపి సమస్య పరిష్కరించు కోవచ్చని అన్నారు. విద్యుత్ వినియోగదారులు తప్పనిసరిగా సంబంధిత సెక్షన్ ఎ.ఈ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్ అంతరాయాలు కలిగిన, ఏవైనా సమస్యలు ఉన్న ఆ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. విద్యుత్ ప్రజావాణి ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించబడుతుందని, దానికి అనుగుణంగా ఈరోజు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించామని, ఇదే విధంగా ప్రతినెల మొదటి బుధవారం రోజున విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని చీకురాయి రోడ్డు ఎదురుగా ఉన్న సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయం నందు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి సెక్షన్ కార్యాలయం నందు వినియోగ దారుల ఫిర్యాదులను నమోదు చేసుకునేందుకు రిజిస్టర్ అందుబాటులో ఉందని, దానిలో వినియోగదారులు సమస్య వివరణ నమోదు చేసుకోవాలని, ఫిర్యాదుపై ఆ సెక్షన్ అధికారి సత్వర్వమే సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 1912, 180004250028 నందు సైతం ఫిర్యాదు చేయవచ్చని, పెద్దపల్లిలోనీ సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7901628367 నందు కూడా వినియోగదారులు తమ సమస్యలు తెలియజేయవచ్చని అన్నారు .రాబోయే వర్షాకాలంలో వినియోగదారులు వర్షం పడే సమయంలో, ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు విద్యుత్ వైర్లు తెగి పడే అవకాశం ఉంటుందని, విద్యుత్ లైన్ల క్రింద ఉండవద్దని, కరెంటు స్తంభాలకు ఉన్న స్టే వైర్లు తాకరాదని, రాత్రి బాగా వర్షం వచ్చినప్పుడు తెల్లవారుజామున రైతులు పొలానికి వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కరెంటు వైర్ కింద పడి ఉంటే దానిని ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని, పొలంలో ఒకవేళ జారి ఉన్న వైర్లు క్రిందికి ఉంటే ఆ సమాచారాన్ని వెంటనే ఏఈ లేదా లైన్ మ్యాన్ కు తెలియజేయాలని, ఎవరైనా రైతులు పొలం చుట్టూ ఫినిషింగ్ కు కరెంటు తగిలిస్తే వారి సమాచారం సెక్షన్ ఏ.ఈ కు తెలియజేయాలని, రేకుల షెడ్డులో ఉన్న వారు సర్వీస్ వైరును పోల్ నుంచి మీటర్ వరకు డైరెక్ట్ గా ఇన్సులేటెడ్ జి.ఐ వైరుతో క్లిప్పింగ్ చేసి డిపార్ట్మెంట్ స్టాఫ్ తో పెట్టించాలని అన్నారు. రైతుల పొలంలో గాని, వినియోగదారులు గృహ సంబంధించిన వారు గానీ మోటార్ నీ ఎర్త్ వైర్ లేకుండా వినియోగించరాదని, సరైన ఇన్సులేటెడ్ మెటీరియల్ ఉపయోగించి ప్రమాదం నుంచి రక్షింపబడాలని సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైరా టిడిపి పార్టీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఖమ్మం/ వైరా జూన్ 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక మెజార్టీ సీట్లు సాధించటం పట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారం చేపట్టడం అభినందనీయమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపుకు సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలు పార్టీలకతీతంగా సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలని ఎన్నికలు అయిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరి చలపతి మండల అధ్యక్షులు కిలారి సురేంద్ర టౌన్ అధ్యక్షులు మన్నేపల్లి ప్రదీప్, మోతుకూరి వెంకట్రావు, రామారావు, పూర్ణచంద్రరావు, రామకృష్ణ జుంజుపల్లి జనార్ధన్, కోడుదాసు రాము రమేష్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, దాసరి దానియేలు,పమ్మి అశోక్, నాగిరెడ్డి, చింత నిప్పు మాధవరావు, మోరంపూడి బాబురావు, బీడీకే రత్నం, పొదిలి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.







# 8వ జాతీయ లోక్ అదాలత్...

**- రాజీయే రాజమార్గం అన్న గౌరవ న్యాయమూర్తి శ్రీమతి కే. అనిత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్**

**మెదక్ బ్యూరో,నర్సాపూర్, జూలై 05( అక్షరం న్యూస్):** తేదీ 08. 06. 2024 రోజున రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించుటకు పోలీస్ అధికారులతో, న్యాయవాదులతో, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, సమీక్ష సమావేశంలో పోలీస్ అధికారుల తో మాట్లాడుతూ రాజీ చేయదగ్గ కేసులలో కక్షిదారులకు చట్టబద్ధంగా సంపూర్ణ సహకారాన్ని అందించాలని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో..

1) రాఘవేంద్ర అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సాపూర్
2) ఈ. సత్యనారాయణ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నర్సాపూర్
3) మధు శ్రీ లోక్ అదాలత్ బెంచ్ మెంబర్
4) జాన్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్
5) బి. స్వరూప రాణి లీగల్ సర్వీస్ న్యాయవాది
6) పుష్ప రాజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్
7) వెంకటస్వామి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివంపేట్
8) రంజిత్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కౌడిపల్లి
9) షేక్ మహబూబ్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ చిల్ప్ చెడు




10) బి. అరుణ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నర్సాపూర్
11) ఆర్. శ్రీనివాస్ రెడ్డి సీనియర్ న్యాయవాది
12) జె. రవి నాయక్ న్యాయవాది
13) వెంకటేశ్వర్లు కోర్టు సూపర్డెంట్
14) లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది, కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొనడం జరిగింది.

## బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం

**- బిజెపి పార్టీకి ఓటేసి ఎంపీ బండి సంజయ్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపైన సంటి మహేష్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 05 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల దళిత మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సంటి మహేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బండి సంజయ్ రెండవసారి ఎంపీగా గెలుపొందడం అలాగే దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి గెలుపొందడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ ను తన నివాసంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.. దేశానికి బిజెపి పార్టీ శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్మి బిజెపి పార్టీకి ఓటేశారని అన్నారు. మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని ప్రజలు చూడాలని కోరుకున్నారని అదే విదంగా జరిగిందని అన్నారు. బిజెపి పార్టీకి ఓటేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## చామల కలిసిన జమాల్ షరీఫ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 5:** భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాదించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఇన్చార్జి మహమ్మద్ జమాల్ షరీఫ్ బుధవారం అయనకు శాలువాతో సత్కరించి స్వీట్లు అందజేశారు,తన గెలుపు కోసం మైనార్టిలు ఎంతో సహకరించారని, అందరికి పేరు,పేరున చామల ధన్యావాదములు తెలిపారు,అనంతరం జమాల్ షరీఫ్ మాట్లాడుతూ, ఎన్నికల సమమంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన వారిలో నజీర్ , వాజీద్ రాఫెల్ మత్సన్, అడ్వకేట్ ఆరిఫ్ , బాబా అహ్మద్ తదితరులు ఉన్నారు.

## నీట్ అర్హత పరీక్ష లో కేకే రెడ్డి పాఠశాల పూర్వ విద్యార్థుల ప్రతిభ




**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/జూన్ 5 (అక్షరం న్యూస్ ):** మండల కేంద్రానికి చెందిన కేకే రెడ్డి పాఠశాల పూర్వ విద్యార్థుల నీట్ 2024 ప్రవేశ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచి 13 మంది మంచి మార్కులు సాధించినట్లు పాఠశాల సలహాదారు కే రఘు రాంరెడ్డి బుధవారం తెలిపారు . పదవ తరగతి వరకు తమ పాఠశాల లో చదివిన విద్యార్థులు దేశవ్యాప్తంగా నిర్వహించని నీట్ అర్హత పరీక్ష లో మంచి ప్రతిభ కనబర్చి తమ మంచి మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందని పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపాల్ బాలు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ప్రజలు కాంగ్రెస్ వైపే .. కడియం కావ్య గెలుపే నిదర్శనం.

**- జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి- ప్రభాకర్**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 5 :** వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మంగళ వారం వెలువడిన ఫలితాల్లో ఆమె ఘన విజయం సాధించడంతో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారనేది నిరూపించారాని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి- ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథ కాలపై ప్రజలు పూర్తి విశ్వాసంతో రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీ అభ్యర్థులను గెలిపించారని అన్నా రు.జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు సోనియా గాంధీ నాయక త్వంలో,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిం చుకొనే దిశగా జిల్లా అది నాయక త్వంతో కలిసి పక్కా ప్రణాళికతో ముందు కేళ్తామని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరునా ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళ మృతి కేసులో ముగ్గురు రిమాండ్

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జూన్ 5:** మండలంలోని ఆంధ్రతండాలో వ్యవసాయ భూమికి సంబంధించిన దారి వివాదంలో మహిళ రైతుపై ట్రాక్టర్ ట్రాలీ పడి మృతి చెందిన కేసులో బుధవారం ముగ్గురిని రిమాండ్ చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. మంగళవారం ఆంధ్రతండాకు చెందిన ధరావత్ భీల్యా, శేనాద్రి వారి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు దారి కోసం మట్టి పోసుకుంట న్న క్రమంలో వారి భూమి పక్కనే ఉన్న భూక్య గణేష్ అతని భార్య మంగమ్మ (40) అక్కడకు వెళ్లి మీకు ఇక్కడి నుండి దారి లేదని మట్టి పోయ్యడం అపివేయ్యలని గొడవకు దిగారు. దీంతో బీల్యా కుమారుడు రవిందర్, శేనాద్రి అతని భార్య కాశి మ గ్గురు కలిసి మండమ్మను నెట్టివేయడంతో కింద పడిపోయింది. అదే క్రమంలో బిల్యా నడుపుతన్న మట్టి లోడుతో ఉన్న ట్రాక్టర్ ట్రాలీ ప్రమాదవశాత్తు మంగమ్మ పైన పడడడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది.మంగమ్మ మృతికి కారకులైన బీల్యా, శేనాద్రి, కాశిలను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, బీల్యా కుమారుడు రవిందర్ పరారిలో ఉన్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## బెల్లం, పటిక సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు...

**ఎక్సైజ్ సీఐ చిరంజీవి...**





**మహబూబా బాద్ /గార్ల /జూన్ 5/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలంలోని వెన్నారం, తోడేళ్లగూడెం, ముల్కలపల్లి, సిరోలు మండలంలోని మన్నెగూడెం, కొత్త తండా, అందనాలపాడు గ్రామాలలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సారాయి రవాణా చేస్తున్నటువంటి (04)నలుగురు వ్యక్తులను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.22 లీటర్ల సారాయితో సహా 2 టీవీఎస్ ఎక్సెల్ ఎస్,2సీడీ డాన్ ప్యాషన్ ప్లస్, మొత్తం 4 ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన వారి వివరాలు...(1) బానోత్ వీరన్న తండ్రి బిచ్చు %=/శీ% కాంపల్లి.(2) తేజావత్ వంశీ తండ్రి,శ్రీను మల్లయ్యకుంటాతండ.(3) రామావత్ బిక్షం తండ్రి భగవాన్,రమణ తండా,తిరుమలయపాలెం(4) ఆంగోతు వెంకన్న తండ్రి లాలు, కొత్తతండా,అందనాలపాడు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెచ్ సి మధు, జి.శ్రీనివాస్,ఏ.వెంకటనర్సయ్య, సత్యనారాయణ, మురళి మనోహర్, సాయిచరణ్ ఈ సి లు పాల్గొన్నారు. ఎవరైనా సారాయి తయారీ అమ్మకం, మరియు ముడి పదార్థాలు అయిన బెల్లం, చక్కర,పటిక సరఫరా చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సారాయి తయారీ, అమ్మకం మరియు బెల్లం సరఫరాకు సంబందించిన సమాచారం ఉంటే 8712659014 నెంబర్ కు తెలుపగలరు అని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు

# ఆర్థిక చేయూత





జ్యోతి నగర్ జూన్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం కార్పొరేషన్ లోని 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీలో మంగళవారం రోజు సాయంత్రం గాలివాన బీభత్సవానికి నలుగురు కుటుంబం ఇంటి పైకాపు రేకులతో సహా పైపులతో సహా కొట్టుకుపోయి ఎక్కడికి అక్కడ పగిలిపోయినాయి, గాలివాన బీభత్సవానికి ఇంట్లో నిత్యవసర వస్తువులతో పాటు వస్తు సామాగ్రి అంత తడిసి ముద్దయి నిరుపేద కుటుంబం ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తున్న సమయంలో 7వ డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి తగు సమాచారం అందివ్వడంతో వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి శ్రీమతి శ్రీ మనాలి ఠాకూర్ బుధవారం ఉదయం బాధిత నలుగురు కుటుంబాలైన వారి తో అందులో ఒకరి ఇంటి పైకప్పు మొత్తం ఎగిరిపోవడంతో వారిని ఆప్యాయంగా చేరదీసి మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అధైర్య పడవద్దని మీకు అన్ని రకాలుగా మేము అండగా నిలుస్తామని కచ్చితంగా మళ్లీ యధావిధిగా జీవనం సాగించేందుకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని వారికి ఆర్థిక చేయూతను కుటుంబానికి పదివేల చొప్పున అందజేయడం జరిగినది. డివిజన్ లో వేణు సతీమణి తలకి నిన్న రేకు పగిలి గాయం అవడం తో మనాలి ఠాకూర్ పరామర్శించారు.అనంతరం సంబంధిత విద్యుత్ అధికారులకు స్తంభించిన విద్యుత్తు అంతరాయాన్ని త్వరగా పునరుద్ధరించాలని వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడారు.
ఎమ్మెల్యే రామగుండం ఎమ్మార్వో తో మాట్లాడి సంఘట స్థలం కి వెళ్లి పర్యవేక్షించగలరని కోరడం జరిగింది.
బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సంఘటన జరిగిన మరుక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి మా బాధను అర్థం చేసుకొని మాకు ఆర్థిక చేయూతను అందించిన మీ మనసు చాలా గొప్పదని శ్రీ మనాలి రాజ్ ఠాగూర్‌లి చేసిన ఆర్థిక సహాయానికి చలించిపోయారు.

# రైతులకు సరిపడా పచ్చిరొట్ట విత్తనాలు అందించాలి...

**- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు నిరసన అధికారులకు వినతి...**
**- అవసరమైన విత్తనాలు 2200 క్వింటాళ్ల..**
**- రైతులకు వచ్చిన విత్తనాలు 800 క్వింటాళ్ల..**
**- మిగితా1400 క్వింటాళ్ల తక్షణమే రాష్ట్ర వ్యవసాయ శాఖ అందించాలి ..**



**ఖమ్మం/ వైరా జూన్ 5 (అక్షరంన్యూస్):** వైరా మండలం లో వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు తక్షణమే అందించాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం వైరా మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులకు 2200 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ద్వారా కేవలం 800 క్వింటాళ్ల మాత్రమే వైరా మండలం లో రైతులకు సరఫరా చేశారు అని వారం రోజులు నుంచి రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందని అనేక గ్రామాల్లో ఒక్క సంచి కూడా పచ్చిరొట్ట విత్తనాలు కూడా అందించలేదని మరోవైపు రుతుపవనాలు సకాలంలో వచ్చే అవకాశాలు ఉండటంతో రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కోసం ఎదురుచూస్తున్నారు అని అన్నారు,వరి పంట జిల్లాలోనే అధిక విస్తీర్ణంలో సాగు ఉందని జిల్లా, రాష్ట్ర వ్యవసాయ శాఖ వైరా ఆయకట్టు రైతులు ప్రాధాన్యత గుర్తించి పచ్చిరొట్ట విత్తనాలు తక్షణమే అందించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం, కొంగర నాగేశ్వరరావు, కొంగర సుధాకర్,సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు, బాజ్జోజ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది..?

**- అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా కు పురికలుపుతున్న అకాడమీలు..**
**- గుర్తింపు లేని కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలలను. గుర్తించండి...**
**- విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తరగతులు ఎలా ప్రారంభిస్తారు..**
**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి..**
**- ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి....**




**ఖమ్మం/ తల్లాడ జూన్ 5 (అక్షరంన్యూస్):** ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజుల నియంత్రణ ఏది...గుర్తింపు లేని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయని గుర్తింపు లేని కళాశాలలు మరియు అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీలను గుర్తించి ఆ అకాడమీ లపై క్రిమినల్ కేసులు బనాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్‌లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... స్థానిక ఖమ్మం బుధవారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్. మాట్లాడుతూ
జిల్లా వ్యాప్తంగా. ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పర్మిషన్స్ లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు తరగతులు ఎలా ప్రారంభిస్తారు అని ఆయన ప్రశ్నించారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు అయిపోయాయని బోర్డు పెట్టడం బాధాకరమన్నారు.
ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు మోతలు మోగిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు తప్ప గుర్తింపు లేని కళాశాలలును గుర్తించి ఆ కళాశాలల పై చర్యలు తీసుకోవడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ను నియంత్రించడంలో ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యను సంతలో సరుగ్గా మార్చేశాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆయా విద్యా సంస్థలు మార్కెట్ కేంద్రాలుగా మార్కెట్ చేస్తూ విద్యను పూర్తిగా వ్యాపార పరం చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల కళాశాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు అడ్మిషన్స్ తీసుకుంటే డొనేషన్లు బుక్స్ కు సెపరేట్ యూనిఫామ్ సపరేట్ ఫీజులు వసూలు దందా కీ పురి కలుపుతున్నారు అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఈ జిల్లాలో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు బనాయించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు..
హైదరాబాద్ తర్వాత విద్యా రంగంలో అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో వివిధ అకాడమీ ల పేర్లతో ఇంటర్మీడియట్ అడ్మిషన్ చేస్తూ ఫీజుల దందా చేస్తున్న అకాడమీయులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు.
జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్యకునుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలలు మరియు సకాలంలో పాఠ్యపుస్తకాలు మరియు శిథిలా వస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ నాగుల మేర శివ వంశి జిల్లా నాయకులు హరికృష్ణ సతీష్ నరేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో మెరిసిన సంకాపురం ఆణిముత్యం

**-621/720 మార్కులు సాధిందించిన కె వేణుగోపాల్- మెడిసిన్ సాధించిన విద్యార్థిని సన్మానించిన సంకాపురం రాముడు**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జూన్05/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజ మండలం సంకాపురం గ్రామానికి చెందిన కుర్వ లింగన్న కుమారుడు మెడిసిన్ లో సీటు సాదించటంతో పలువురు అభినందిస్తున్నారు. మంగళవారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 720 మార్కులకు గాను 621 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. వైద్య విద్యలో మంచి ర్యాంక్ సాధించి, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి కుర్వ,వేణు గోపాల్ ను అయిజ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు బుధవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థికి సూచించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609